SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.



ఆంధ్రపత్రిక



Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 30

విజయవాడ, శనివారం 1-5-1965 THE ANDHRA PATRIKA MORNING * * 6 పుటలు : 8 పైసలు

గౌరవప్రదమైన స్థితిలోనే కచ్ ప్రాంతంలో కాల్పుల విరమణ

శాస్త్రి స్పష్టీకరణ: బుధవారం నాటి ప్రకటనకు భిన్నంగా ఏ ప్రతిపాదననుఒప్పుకోబోమని హామీ

బ్రిటిష్ ప్రధాని సూచన వివరాలు తెల్సాలన్న ప్రతిపక్షాల కోర్కెకు ప్రధాని తిరస్కృతి

కచ్ ప్రాంతంలో పోరాటం వివరాల వెల్లడి దేశ క్షేమం దృష్ట్యా మంచి పని గాదని రక్షణ మంత్రి చవాన్ జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:

కచ్ సమస్య విషయమై బుధవారంనాడు తాను సభలో ప్రకటించిన విధానానికి అనుగుణం కానటువంటి మరే ఇతర ప్రతిపాదనలపై కాల్పుల విరమణకు భారత ప్రభుత్వం అంగీకరించదు అని ప్రధాని శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి నేడు లోక్ సభలో స్పష్టీకరించారు.

కచ్ సరిహద్దు పోరాటం, కాల్పుల విరమణ ప్రతిపాదనలను గురించి పిక్కు విరామ తీర్మానాలు, సావధాన తీర్మానాలు అందినట్టు సభాపతి పేర్కొనగా ప్రధాని శ్రీ శాస్త్రి ఈ ప్రకటన చేశారు.

బుధవారం నాడు లోక్‌సభలో చేసిన ప్రకటనలో శ్రీ శాస్త్రి ఈ విధంగా అన్నారు : "ఏప్రిల్ 13వ తేదీ నాడు పాకిస్తాన్ స్వయంగానే సూచించిన ప్రతిపాదనను భారత్ అంగీకరించింది. పాకిస్తాన్ ఆ ప్రతిపాదనలకు గట్టుబడి కచ్‌లో యథాపూర్వ స్థితిని పునరుద్ధరించే పక్షంలో శాంతియుత పరిష్కారానికి భారత్ సంసిద్ధంగా వుంది. పరోక్షంగా విడనాడి పాకిస్తాన్ దురాక్రమణను కొనసాగించే పక్షంలో భారత సేనలు స్వదేశాన్ని రక్షిస్తాయి. అందుకు అవసరమైన పూర్వాపాలను భారత సేనలే నిర్వహిస్తాయి. పాడవ సంపత్తిని, అంగ బలాలను యుక్తమని భావించిన రీతిలో సేనలు ఉపయోగిస్తాయి.

నేడు సభాపతి విరామ తీర్మానాలను గురించి పేర్కొన్నప్పుడు చేసిన ప్రకటనలో, ప్రతిపక్ష సభ్యులు, ప్రత్యేకించి సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యులు, దేశ గౌరవానికి భంగకరమైన చర్యలేమీ గైకొనబోమనీ, కాల్పుల విరమణకు అంగీకరించే ముందు, భారత భూభాగాలను శత్రువుకు లోబడ నీయబోమనీ ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరగా, ప్రధాని మరో రెండు వ్యాఖ్యలు ఆదే విషయాన్ని పునరుద్ఘాటించారు. కాల్పుల విరమణకు అంగీకరించే ముందు దురాక్రమణ ప్రాంతాలకు పూర్తిగా పాకిస్తాన్ ఖాళీ చేయాలని గట్టిగా పట్టుదల చూపాలని ప్రభుత్వాన్ని ప్రతిపక్ష సభ్యులు కోరారు.

ప్రభుత్వ స్థైర్యమేమీ లేదు. రక్షణ చర్యలను సైన్యంజరుపుతున్నదని పేర్కొంటూ విరామ తీర్మానాలకు సభాపతి అనుమతి నిరాకరించారు.

బ్రిటన్ ప్రధాని సూచించిన కాల్పుల విరమణ ప్రతిపాదనలోని అంశాలను క్లుప్తంగానైనా పేర్కొనవలసిందని పెక్కు పర్యాయాలు పలువురు సభ్యులు కోరినప్పటికీ, వివరించడానికి శ్రీ శాస్త్రి నిరాకరించారు. బ్రిటిష్ ప్రతిపాదనలలోని అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా పేర్కొనజాలనని ఆయన అన్నారు.

తీవ్ర వాదోపవాదాలు

సైనిక కార్య కలాపాలకు సంబంధించిన వివరాలు పేర్కొనడం సాధ్యం కాదని అంగీకరించినప్పటికీ, ప్రపంచ మంతటికీ తెలిసిన విషయాలు సభ్యులకు తెలియ జేయడానికి నిరాకరించరాదని ఒకరి తర్వాత ఒకరు దాదాపు పలువురు సభ్యులు కోరడంతో సభలో రభస జరిగింది.

కచ్ ప్రాంతంలో సైనిక చర్యలు జరుగుతున్నందున సభ్యులు కొంత నిగ్రహాన్ని ప్రదర్శించాలని రక్షణ మంత్రి శ్రీ చవాన్ అంతకు ముందు విజ్ఞప్తి చేశారు. సభ నుండి ఏ విషయం దాచిపెట్టాలనే ఉద్దేశం తనకు లేదనీ కాని, ప్రస్తుత సైనిక చర్యలు నిర్ణయాత్మక దశకు చేరిన నిమ్మట యుక్తమని భావించి

(మిగిలా 2 వ పేజీలో)

భారత్-పాక్ ఘర్షణ అత్యంత గర్హనీయం

గౌన్‌వాకర్ వ్యాఖ్య

టోక్యో, ఏప్రిల్ 30 : భారత్, పాక్ సరిహద్దు సంఘర్షణ అత్యంత గర్హనీయమని బ్రిటన్ మాజీ విదేశాంగ మంత్రి గార్డన్‌వాకర్ నేడిక్కడ అన్నారు.

వియత్నామ్ సమస్య పరిష్కారావకాశాలను పరిశీలించే నిమిత్తం శ్రీ గార్డన్ వాకర్ ఆగ్నేయ ఆసియా దేశాలలో పర్యటన జరుపుతున్నారు.

వియత్నాం సమస్యపై భారత ప్రభుత్వంతో చర్చించే నిమిత్తం ఆయన ఢిల్లీకి రానున్నారు.

ఢిల్లీలో ఉన్న సమయంలో భారత్, పాకిస్తాన్ సరిహద్దులకు కచ్ లో జరగబడ్డ [illegible] అంతర్జాతీయ [illegible] సమయంలో సభ్యత్వం కారణంగా [illegible] సమస్యపై భారత్ కు ప్రాయోజకులకు ప్రాధాన్యం ఉన్నదని ఆయన అన్నారు.

ఢాకాత్ పై వత్తిడికి పాక్, చైనాలాలూచీ

వాషింగ్టన్‌లో శ్రీ బి. కె. నెహ్రూ వెల్లడి

వాషింగ్టన్, ఏప్రిల్ 30 :

భారత్ పై వత్తిడి తేవడానికి పాకిస్తాన్, చైనాలు ఒక అబిప్రాయానికి వచ్చినట్టు తమకు కొంతకాలంగా అనుమానంగా వున్నదని వాషింగ్టన్‌లో భారతి రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న ఇక్కడి పత్రికా విలేఖరులకు చెప్పారు.

అయితే దీనికి ఆధారం ఏదీ లేదని పరిస్థితులనుంచే ఈ విధంగా ఊహించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

"కాల్పుల విరమణకు ఏప్రిల్ 13 వ తేదీన పాకిస్తాన్ మూడు సూచనలు చేసింది. వాటిని భారత్ మరుసటి రోజున ఆమోదించింది. అయితే పాకిస్తాన్ తాను చేసిన సూచనలే త్రోసివుచింది. కచ్ ప్రాంతంలో యథాపూర్వ స్థితిని పునరుద్ధరించడానికి బదులు భారత్ భూభాగంనుంచి 3500 చదరపు మైళ్లు భారత సైనికులు వైదొలగాలని సూచించింది. దానికి భారత్ వ్యతిరేకించింది" అని శ్రీ బి. కె. నెహ్రూ చెప్పారు.

శ్రీ బి. కె. నెహ్రూ ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, భారత్‌కు లోగడ ఇచ్చిన హామీయే అనుగుణంగా చర్యలు తీసుకోనడానికి వీలుగా ఈ ఖైదీలను అమెరికా ప్రభుత్వం ఢిల్లీకి తెచ్చినట్టు తెలియజేశారు.

అమెరికా పాకిస్తాన్‌కు సైనికోపకరణం అందజేయడం ప్రారంభించిన సందర్భంలో స్వర్గీయ నెహ్రూకు అప్పటి అమెరికా ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్ ఇచ్చిన హామీనను ఆయన ఈ సందర్భంలో ప్రస్తావిస్తూ శ్రీ కెనెడీ తరువాత ఈ హామీను పునరుద్ఘాటించారని చెప్పారు.

మరికొన్ని ప్రశ్నలకు శ్రీ బి. కె. నెహ్రూ సమాధానమిస్తూ భారత్‌పై రాజకీయంగా, సైనికంగా, ఆర్థికంగా వత్తిడి తేవడానికై క్షిప్ర పరిస్థితి కల్పించడానికి చైనా, పాకిస్తాన్ ఒక అవగాహనకు వచ్చినట్టు పరిస్థితులను బట్టి అధారాలు కనిపిస్తున్నవన్నారు.

ఈ సందర్భంలో కాశ్మీరు యుద్ధ విరమణ (శ్రేణివద్ద, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులు పొడవునా పాక్ సైనిక సమీకరణను గురించి, భారత ఉత్తర సరిహద్దులలో చైనా దళాలను గురించి ఆయన ప్రస్తావించారు.

కచ్ ప్రాంతంలో అమెరికా సమకూర్చేసిన ఆయుధ పరికరాలను పాకిస్తాన్ దళాలు వినియోగించినప్పటికీ పోలీసులతో సాయుధ దళాలను భారత్ రాయబార కార్యాలయం నిన్న అమెరికా విదేశాంగశాఖకు అందజేసింది.

వాషింగ్టన్‌లో భారత దౌత్యాధికారి శ్రీ జెనర్జీ నిన్న అమెరికా విదేశాంగశాఖకు వెళ్లి ఈ ఫోటోల కాపీలు అందజేశారు.

పాక్ ఖండన

కరాచీ, ఏప్రిల్ 30 : కచ్ ప్రాంతంలో అమెరికా ఆయుధాలను పాకిస్తాన్ వినియోగించడంపై అమెరికా ప్రభుత్వం నిరసన తెలిపినట్టు భారతీయ సంస్థలతో వచ్చిన వార్తలను అబద్ధమని పాకిస్తాన్ ప్రభుత్వ వర్గాలవారు ఖండించారు.

ఇటువంటి సమాచారం ఏదీ వాషింగ్టన్‌లోని పాక్ విదేశాంగశాఖకు అందలేదని ఈ వర్గాల వారు చెప్పారు.

ఇది ఇలా ఉండగా కచ్ ప్రాంతంలో అమెరికన్ ఆయుధాలను ప్రదర్శించే ఫోటోలను పాకిస్తాన్ ప్రభుత్వం విడుదల చేసింది. ఇవి భారత్‌కు అమెరికా అందజేసిన పరికరాలని చెప్పడానికి ఈ పరికరాలపై 'మిత్ర హస్తం' గుర్తు [illegible] ఫోటోలు నిరూపిస్తున్నవని ఆరోపించింది.

అబ్దుల్లాకు భారత పౌరసత్వం లుప్తం

కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన : విదేశాలలో విద్రోహ కార్యకలాపాలఫలితం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : విదేశాలలో తాను సాగిస్తున్న "విద్రోహ" కార్యకలాపాల మూలంగా షేక్ అబ్దుల్లా భారత పౌరుడుగా తనకుగల సర్వహక్కులను "కోల్పోయాడ"ని జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ చెప్పారు.

"శ్రీ అబ్దుల్లా మరొకదేశం పౌరసత్వం కోరవలసిన దశ వచ్చింది. తనకుగల ప్రజా స్వామిక హక్కులను వినియోగించుకుని భారత్ అంతర్భాగమైన కాశ్మీర్‌లో శాంతి, భద్రతలను ధ్వంసంచేసేందుకు ఆయనను అనుమతించే పిలుపేదని కూడా ఆయన స్పష్టం చేశారు.

"షేక్ అబ్దుల్లా ఇటీవలి మాసాలలో చేసిన ప్రకటనలు [illegible] కలిగించాయి. వారు క్రమబద్ధమైన అర్థికాభివృద్ధిని కోరుతున్నారు. అయితే శ్రీ అబ్దుల్లా ఈ ప్రగతికి ముప్పు తెచ్చిపెట్టారు" అని కూడా ఆయన అన్నారు.

చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లైతో శ్రీ అబ్దుల్లా రహస్య మంతనాలు జరపడం చూచి కాశ్మీరీ ముస్లింలు "విభ్రాంతి" చెందారని ప్రభుత్వ ప్రతినిధి తెల్పారు. కన్ను సంబంధిత రాష్ట్రం టిబెట్‌లోని అమాయకులైన కాశ్మీరీ ముస్లింలను చైనీయులు చిత్రవధ చేసిన విషయం ఆయన శ్రీ నగర్‌లో పేర్కొన్నారు.

"తాను చేసిన విపరీతం ప్రజ్ఞానం చేసుకునేందుకు శ్రీ అబ్దుల్లా పిండిలో ఉండి, తమ శ్రేయస్సుతో గడపటం మంచిదని" ఆయన చెప్పారు.

అభ్యర్థన తెలియజేసిందని, గత సాయంకాలం వరకూ పాకిస్తాన్ ఏ జవాబూ యివ్వలేదని ఆయన అన్నారు.

భారతదేశమే అమెరికా ఆయుధసామగ్రిని ఉపయోగిస్తున్నదని విదేశీ పత్రికల వారిని నమ్మించటానికి ఇదివరలో ఈ ప్రాంతంలో కొంత అమెరికన్ సామగ్రిని ఉంచినట్లుగానే, ప్రస్తుతం తాము ఉపయోగించిన టాంకుల వంటి సామగ్రిని పాకిస్తాన్ తొలగిస్తూ ఉండి ఉండవచ్చునని అధికార ప్రతినిధి చెప్పారు. "ప్రస్తుత ప్రశాంతికి కారణం అదేకావచ్చును" అన్నారాయన.

కచ్ ప్రాంతంలో భారతదేశం అమెరికా ఆయుధ సామగ్రిని ఉపయోగించలేదని అధికార ప్రతినిధి పునరుద్ఘాటించారు.

కచ్ పోరాటంలో పాకిస్తాన్ దళాలు ఉపయోగిస్తున్న అమెరికా 106 ఎమ్. ఎమ్. రిఫయిల్డ్ తుపాకులను చూపించే మరొక ఛాయాచిత్రాన్ని భారత ప్రభుత్వం నేడు విడుదల చేసింది. అమెరికన్ పాటన్‌టాంకుల ఫోటోలు తీసిన భారత వైమానికదళం పైలట్, ఫ్లయింగ్ ఆఫీసర్ యు. బాల్రాజు ఈ ఛాయాచిత్రాన్ని కూడా తీశారు. ఈ రికాయిల్లెస్ తుపాకులను సైనిక సహాయంలో భాగంగా అమెరికా పాకిస్తాన్‌కు సరఫరా చేసిందని అధికార ప్రతినిధి చెప్పారు.

ఛాయాచిత్రంలో రికాయిల్లెస్ తుపాకిని జీప్‌నీడ అమర్చినట్లుగా కనిపిస్తున్నది.

భారత సాయుధదళానికి చెందిన మూడు వందలమందిని హతంచేశామంటూ పాకిస్తాన్ చేసిన ప్రకటన అతిశయోక్తి అని అధికార ప్రతినిధి చెప్పారు. బియర్‌బెట్, ఎఫ్‌వైనాలగన పొయింట్సువద్ద ఒక్కొక్క కంపెనీ వంతున సైనిక దళాలను నియమించారనీ, రెండు కంపెనీల సైనికుల సంఖ్య 250 మాత్రమేనని ఆయన చెప్పారు.

కచ్‌పోరాటంలో యింతవరకూ ఎనిమిదిమంది సైనికులు మరణించారు. 30 మంది గాయపడ్డారు. 45 మంది బాధ తెలియటంలేదు. మరణించినవారిలో ఒక అధికారిన్నూ ఆరుగురు జవాన్లు కూడా వున్నారని అధికార ప్రతినిధి అన్నారు. భారత దళాలు కనుగొన్నట్టి పిదాలను ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

బియర్‌బెట్ వద్ద అయుధ సామగ్రిని పరిశీలన జరుపుతున్నారని పాకిస్తాన్ పత్రికలు పేర్కొనటాన్ని అధికార ప్రతినిధి ఖండించారు.



శ్రీ జాన్ ఫ్రీమన్ శ్రీ సి.ఎస్. ఝా చర్చలు

రావల్పిండినుంచి శ్రీ మారిస్ జేమ్స్ రాక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30—బ్రిటన్ హైకమీషనర్ శ్రీ జాన్ ఫ్రీమన్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. ఝాను నేడు కలుసుకున్నారు. కచ్ ప్రాంతంలో కాల్పుల విరమణకు బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ చేసిన ప్రతిపాదనలపై వారు చర్చించినట్టు భావిస్తున్నారు.

పాకిస్తాన్‌లోని బ్రిటిష్ హైకమీషనర్ సర్ మారిస్ జేమ్స్ నేడు రావల్పిండినుంచి ఇక్కడకు వచ్చారు. కాల్పుల విరమణ ప్రతిపాదనపై శ్రీ ఫ్రీమన్‌లో సమాలోచనలు జరిపేందుకే ఆయన ఇక్కడకు వచ్చారని భావించబడుతున్నది.

సర్ మారిస్ నేటి రాత్రి బొంబాయి వెళ్ళి అక్కడనుంచి రేపు కరాచీ బయల్దేరుతారు.

కాల్పులవిరమణ ప్రతిపాదనపై రాజధానిలో ఇంతకు మించి దౌత్య కార్యకలాపాలేమీ జరగలేదు.

పాకిస్తాన్ సైన్యం పురోగమించవచ్చేదీక

బియర్ బెట్ వద్ద శాంతి; అమెరికన్ ఆయుధాలు తొలగిస్తున్నారని ఢిల్లీ భావన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:

అప్పుడప్పుడు కాల్పులు జరుగుతూనేవున్నా కచ్ బాడవ ప్రాంతంలోని పోరాటంలో కొంత ప్రశాంతత ఏర్పడిందని అధికార ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

మొన్న బియర్ బెట్ నుంచి సైబులు దిశగా పయనిస్తూ కనిపించిన పాకిస్తాన్ దళం ముందుకు సాగలేదని ఆయన వెల్లడించారు.

పాకిస్తాన్ దళాలు బియర్‌బెట్ నుంచి ఒకటి రెండు మైళ్ల దూరంలోవున్నాయని, భారత సైన్యాలకు, వారికి ముఖాముఖి సంబంధాలు లేవని ఆయన చెప్పారు.

ప్రస్తుత ప్రశాంతత భారీదాడికి ప్రస్తావన కాగలదా అని ప్రశ్నించగా "అది ఎవరైనా వూహించవచ్చు" అని అధికార ప్రతినిధి చెప్పారు. పాకిస్తానీలు తమ దళాలను పునర్వ్యవస్థీకరించుకుంటూ ఉండటంగాని, కచ్ సంఘర్షణలకాలం నుంచి ఉపయోగిస్తున్న అమెరికన్ ఆయుధ సామగ్రిని తొలగించటంగాని, చేస్తూ ఉండవచ్చు నన్నారు.

కచ్‌కు అమెరికా పరిశీలకులు

కచ్ ప్రాంతంలో తమ ఆయుధసామగ్రిని ఉపయోగిస్తున్నదీ లేదీ సరిచూడటానికి పరిశీలకులను అనుమతించవలసిందిగా, పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అమెరికా అధికారులు కోరినట్టు భారత ప్రభుత్వానికి విశ్వసనీయ మైన సమాచారం అందినదని ప్రతినిధి చెప్పారు. అమెరికా ఏప్రిల్ 28 న తన

ప్రధాని శాస్త్రితో లాండ్జ్ సంభాషణలు

కచ్ సరిహద్దు సమస్య, వియత్నాంలపై చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30—అమెరికన్ ప్రత్యేక దూత శ్రీ హెన్రీ కాబోట్ లాడ్జ్ నేడు ప్రధాని శ్రీ శాస్త్రితో సమావేశమైనప్పుడు ముఖ్యంగా కచ్ సరిహద్దులో ఉద్రిక్త స్థితి, వియత్నాం సమస్యలు చర్చించబడినట్లు తెలుస్తున్నది.

శ్రీ లాడ్జ్ ప్రధానిని ఆయన గృహంలో కలుసుకొని దాదాపు అరగంటసేపు చర్చలు జరిపారు.

వియత్నాం సమస్యను, ఆ ప్రాంతంలో అమెరికా విధానాన్ని శ్రీ లాడ్జ్ వివరించారు.

కచ్ ప్రాంతంలో ఉద్రిక్త స్థితి గురించి ప్రధాని శ్రీ లాడ్జ్‌కి తెలియ జేశారట.

శ్రీ లాడ్జ్ వెంట అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ కూడ వున్నారు. ఈ సంభాషణలలో ప్రధాని కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా, విదేశాంగ కార్యదర్శి శ్రీ సి.ఎస్. ఝా, భారత ప్రభుత్వంలో అమెరికా విభాగం డైరెక్టరు శ్రీ సురేందర్ సింగ్ కూడ వున్నారు.

అంతకు ముందు శ్రీ లాడ్జ్ ఉప విదేశాంగ మంత్రితోనూ, విదేశాంగ కార్యదర్శితోనూ, కామన్వెల్త్ కార్యదర్శితోనూ సంభాషణలు జరిపారు.

నేటి సాయంత్రం సైగాన్‌నుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ లాడ్జ్ రేపు పాకిస్తాన్ వెడతారు.

సైనిక ఉపసంహారణ జరిగితేనే [illegible]

తమ పరతులను పునశ్చరణ చేస్తూ రావల్పిండి అధికారుల ప్రకటన

కరాచీ, ఏప్రిల్ 29 :

కచ్ బాడవ ప్రాంతంలోని వివాద ప్రాంతంనుంచి భారత, పాకిస్తాన్ దళాల ఉపసంహరణ జరగకపోతే, ఏ విధమైన కాల్పుల విరమణ ప్రతిపాదనకూ పాకిస్తాన్ సమ్మతించబోదని, ప్రభుత్వ అధికార వర్గాలు రావల్పిండిలో నేడు చెప్పినట్లు, పాకిస్తాన్ వార్తాసంస్థ అసోసియేట్ ప్రెస్ తెలియజేస్తున్నది.

కరాచీ, ఏప్రిల్ 30—కచ్ బాడవ ప్రాంతంలోని వివాద ప్రాంతంనుంచి భారత, పాకిస్తాన్ దళాల ఉపసంహరణ జరగకపోతే, ఏ విధమైన కాల్పుల విరమణ ప్రతిపాదనకూ పాకిస్తాన్ సమ్మతించబోదని, ప్రభుత్వ అధికార వర్గాలు రావల్పిండిలో నేడు చెప్పినట్లు, పాకిస్తాన్ వార్తా సంస్థ అసోసియేట్ ప్రెస్ తెలియజేస్తున్నది.

భారత, పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణ సాధించేందుకు జరుగుతున్న అంతర్జాతీయ ప్రయత్నాలపై వ్యాఖ్యానిస్తూ అధికార వర్గాలవారు పై ప్రకటన చేసినట్లు వార్తా సంస్థ తెలియజేసింది.

సక్రమమైన కాల్పుల విరమణ సాధించేందుకు, బాడవ ప్రాంతంనుంచి ఉభయ దళాలు ఉపసంహరించబడాలని పాకిస్తాన్ ప్రభుత్వం కోరుతున్నట్లు, అధికార వర్గాలు తెలియజేశాయి.

కచ్ వివాదం అంటూ ఒకటున్నదని గుర్తించక పోవటమే గాక, పాకిస్తాన్ దళాలను ఉపసంహరించాలని భారత ప్రధాని అనటం 'అశ్చర్యకరంగా' ఉన్నదని వారన్నారు.

"వివాదమే లేదని వాదంలున్నప్పుడు మేము ఏ విషయమై చర్చిస్తాం ?" అన్నారు వారు. వివాదాన్ని పరిష్కరించేందుకు ఉభయులకూ మిత్రులైన వారిని తీసుకురావటం గూర్చి నీవేవో కబుర్లు చెబుతూనే కాలాన్ని కుమ్మేస్తే సాధించుకోవాలని శ్రీ శాస్త్రి కోరుతున్నట్లు కనిపిస్తున్నదని కూడా పేర్కొన్నారు. వివాదానికి సంబంధించినంతవరకూ పరాయి అంశాలున్నాయని వారు చెప్పారు.

1. వివాదం ఉన్నది.
2. కాల్పుల విరమణ సాధించవలసి.
3. ఉభయ దళాలు ఆ ప్రాంతంనుంచి ఉపసంహరించబడాలి.

వివాదాన్ని సరిదిద్దకపోతే భారత్ ఆ ప్రాంతాన్ని తిరిగి ఆక్రమించు కోగలదని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తున్నట్లు, వార్తా సంస్థ తెలియజేసింది. ఉభయులూ ఉపసంహరిస్తే సమస్యలేవీ మిగలవని వారు భావిస్తున్నారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : 1965 మే 1 వ తేదీ నుంచి 1966 ఏప్రిల్ 30 వ తేదీలో అందజేయ్యే కాలానికాను లోక్‌సభ [illegible] 15 మంది సభ్యులు పబ్లిక్ అకౌంట్స్ కమిటీకి నియమించబడ్డారు.

పబ్లిక్ అకౌంట్స్ : శ్రీమతి లక్ష్మమ్మమేనన్, శ్రీయుతులు దామోదరన్, జి. కె. జెడ్, తెంగియార్ కన్నుస్, ఆర్. వెంకటాచార్, ఎం. ఆర్. కృష్ణ, వి. కె. పాత్రో, ఆర్. ఆర్. మోరార్జీ, ఎం. ఎస్. ఫ్రాంక్, సదాశివ్ ఎస్. పాటిల్, కె. వి. రెడ్డి యాదవ్, జి. యల్లమందారెడ్డి, [illegible], సుదేంద్ర సింగ్, [illegible], ఎం. ఎం. థామస్.

బైలదిల్లా, కొత్తగూడెం రైలుమార్గం నిర్మాణం

పరిశీలన జరిపేందుకు రైల్వేబోర్డు నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 30

మధ్యప్రదేశ్‌లోని బైలదిల్లాను కొత్తగూడెంతో కలుపుతూ కొత్త మార్గం వేసేందుకు సర్వేలను జరపడానికి రైల్వే బోర్డు నిర్ణయించినట్లు నే డిక్కడి తెలియవచ్చినది.

జాతీయ దారికే ప్రాంతాలను బాగ్గు లభించే ప్రాంతాలతో కలపాలనే భారత ప్రభుత్వ విధానానికి అనుగుణంగా రైల్వేబోర్డు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

ఈ పనుకు ప్రాముఖ్యం ఇవ్వడ్డం, వెంటనే ఏర్పాట్లు, శీఘ్రంగా స్వీకరిస్తారు. మట్టి పని అక్టోబర్‌తో ప్రారంభం కాగలదని భావించబడుతున్నది.

జపానుకు జాతీయ రహదారి చేసేందుకు వీలుగా భద్రాచలం, కొత్తగూడెం (పశ్చిమ గోదావరిజిల్లా) మధ్య మరో రైలు మార్గం వేయాలని జాతీయ అనిజ అభివృద్ధి సంస్థ సూచించింది. ఇదివరకు జపానులో చేసిన పరిశీలనలు ప్రకారం గనుల, పరిశ్రమలకు దెబ్బ కల్గడానికి ప్రతిపాదించిన దుర్గా ఇనుము కర్మాగారానికి సరఫరా చేసేందుకుకూడా ఈ మార్గం ఏర్పాటుచేయాలని సూచించింది.

డి. బి. కె. రైల్వే అనడంగా కాకినాడ రవాణా చేసట్టలేకపోతున్నందున జాతీయ ఖనిజ అభివృద్ధి సంస్థ ఈ పథకం లభ్యతపై అనుమానపట్టు ఆత్రత చెందుతోంది. ఈ కొత్త రైలుమార్గం ఏర్పాటు చేసినట్లయితే కాకినాడ రేవుమీంచి 120 లక్షల టన్నుల బొగ్గు రాయి ఎగుమతి చేయగలమని ఆ సంస్థ భావిస్తోంది.

ఈ పథకాన్ని చురుకుగా ప్రణాళికలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడినట్టగలదని భావించబడుతున్నది.

ఈ రెండు కొత్త రైలు మార్గాలు కార్యరూపం దాల్చినట్లయితే విశాఖ, ఉభయ గోదావరిజిల్లాలలోని ఖనిజ సంపద బయటపడి, తద్వారా వివిధ పరిశ్రమలు అభివృద్ధి కావడానికి వీలుకలుగుతుంది. దేశ ఆర్థికాభివృద్ధి అదే దోహదం జరుగుతుంది.

విజయవాడలో ఉష్ణోగ్రత :

విజయవాడ, ఏప్రిల్ 30 [illegible] లో పగటి అత్యధిక ఉష్ణోగ్రత 110 ఫారన్‌హీట్ డిగ్రీలు వున్నది.

దక్షిణ రైల్వే – వేలం నోటీసు

మద్రాసు కంట్రోలర్ అండ్ స్టోర్స్ వారి ఉత్తర్వుల ప్రకారం 19.5.65 తేదీన ఉ. 9.30 గంటలకు పట్నాభిరామ్ మిలటరీ సైడింగ్ రైల్వేస్టేషన్ X మరియు J విరియాలలో రైల్వే కోటీలు, వేగనులు, అండర్ ఫ్రేములు వగైరాలవంటి పనికిమాలిన రోలింగు స్టాకులు విక్రయింపబడును. సైటు వేలములు ఇండియా ప్రెసిడెంటుకుగాను, వారి అనుమతిపై జరుపబడుచున్నవి. కేటలాగులను వేలములు జరుపు చంద్రముణి & కంపెనీ, 117, ఆర్మీనియన్ వీధి, మద్రాస్—1 వారినుండి పొందవచ్చును.

కావలెను

1 తెలుగు, సంస్కృతం తెలిసిన రిటైర్డు పండితులు ప్రతిరోజూ పురాణం చెప్పుటకు జమీందారు కె. అప్పారావు, నెంబరు 84 సైడ్‌హోంరోడ్డు, మద్రాస్—7 కు కావలయును. వివరములకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయగోరడమైనది.
కె. అప్పారావు, 84, సైడ్‌హోంరోడ్డు, చూళై, మద్రాస్—7.

కావలెను

సెంట్ మేరిస్ మిడిల్ స్కూల్

చర్చి ఆఫ్ సౌత్ ఇండియా, ఖమ్మం.
ఈ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
1. తెలుగు పండిట్ గ్రేడ్ II
2 ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తులు మేనేజరుకు పంపవలయును.
మేనేజరు, సెంట్ మేరిస్ మిడిల్ స్కూల్, ఖమ్మం

తాడిపత్రి మునిసిపాలిటీ

నోటిఫికేషన్

ఒక ట్రాక్టరు, ట్రైలరు మరియు రోడ్ రోలర్ నడ్పుటకు సీలువేసిన టెండర్లు 14—5—65 తేదీ సాయంత్రము 4.00 గంటల లోపల పంపవలయును. మునియార్డర్ ద్వారా రూ. 1 చెల్లించినవారు టెండరు ఫారములు మరియు టెండరు షరతులు తాడిపత్రి మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.
(సం) పి వి. రమణయ్య,
సెక్రెటరీ & స్పెషల్ ఆఫీసరు, తాడిపత్రి.

అమ్మకము

Willy's Jeep (లాలా) అమ్మకమునకు [illegible] గోదావరిజిల్లా, [illegible] మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ కాకినాడలో ఆఫీసులో ఆఫీసులెరియుండు [illegible] మరియు [illegible] స్పెషల్ ఆఫీసర్, తూర్పు గోదావరిజిల్లా అసిస్టెంట్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, కాకినాడ వారికి వ్రాయవలెను.

కావలెను

భావనారాయణ కాలేజి, విజయవాడ

1-7-65 నుండి పి యు సి క్లాసులు తెరువబడును

లెక్చరర్లు కావలెను

రికగ్నైజుడు యూనివర్సిటీ మాస్టరు డిగ్రీ లేక ఆనర్సు డిగ్రీలో ఫస్టు క్లాసు లేదా 50 మార్కులు పైనవచ్చిన సెకండు క్లాసు డిగ్రీ పొందియుండవలెను.

రెండు లేక మూడు సంవత్సరములు ఇతర కాలేజీలలో లెక్చరింగు సర్వీసు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

ఇంగ్లీషు లెక్చరర్లు	2	తెలుగు	2
హిందీ	1	ఫిజిక్సు	1
కెమిస్ట్రీ	1	జువాలజీ	1
బాటనీ	1	హిస్టరీ	1
సివిక్సు మరియు యొకనమిక్సు	1	యెడ్మినిస్ట్రేషను	1
		కామర్సు	1
లెక్చరులు	1	ఫిజికల్ ఇన్‌స్ట్రక్టరు	1
లైబ్రేరియన్	1		
అప్లికేషనులు	7—5—65 లోపల		

కార్యదర్శి, కరెస్పాండెంటు గారికి చేరవలయును. తదుపరి వచ్చునవి కాన్సిలు చేయబడును.

అప్లికేషను టు ఆంధ్రా యూనివర్సిటీ రిజిష్ట్రారు గారికి తప్పక పంపవలయును.
యు. జి. సి. స్కేలు 200—15—320—20—500 ఇవ్వబడును.

యం. పి. గ్రూపు, బై. పి. గ్రూపు, హిస్టరీ సివిక్సు మరియు ఎడ్మినిస్ట్రేషను గ్రూపు, హిస్టరీ మరియు యొకనమిక్సు గ్రూపు, కామర్సుమరియు యొకనమిక్సుగ్రూపు.

ఇట్లు
(సం) ఉసిరిక జగన్మోహనరావు,
కరెస్పాండెంటు. కాకరపర్తి భావనారాయణ కాలేజి, విజయవాడ. 29—4—65.

భీమవరం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటీకి ఈ క్రింద వివరించి బడిన A.D.V. బళ్ల సామానులు నడ్డలు చేయుటకు గాను ది 6—5—65వ తేదీ సాయంకాలము గం 4—00 వరకు టెండర్లు తీసుకోబడును. టెండరుదారులు FOR భీమవరంకు రేట్లు కోట్ చేయవలెను. సరుకు తనిఖీ చేసుకొని పని సంతృప్తి కరముగా ఉన్న పిదప బిల్లు మొత్తము చెల్లించ బడును.

పనియు సామానులు	
(1) 500—19 సైజు ఎ.డి.వి. రబ్బులు	4
(2) 500—19 సైజు ఎ.డి.వి. టైరులు	10.
(3) 500—19 సైజు ఎ.డి.వి. ట్యూబులు	10
(4) 500—19 సైజు ఎ. డి. వి. బాల్ బేరింగుల సెట్టులు	6.

(సం) యస్ జి. సుందరరావు,
సెక్రెటరీ. 26—4—65

గుడివాడ మున్సిపాలిటీ

ప్రకటన

ఆంధ్ర కేసరి ప్రకాశం పంతుల మున్సిపల్ మార్కెట్టునందలి నెం .2 5, 6, 7, గల మున్సిపల్ షెడ్డులను ది. 15.5.65 నుండి 31—3—68 వరకు అద్దెకు పుచ్చుకొను హక్కు యొక్క గుత్తాలను ది10—5—65తేదీన సాయంత్రము గం. 4 ల వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.
టెండరు షరతులు ఆఫీసునుండి ఆఫీసు పనిచేయు కాలములో ఉచితముగా పొంద వచ్చును.
ది. 29—4—65 } స్పెషల్ ఆఫీసర్. గుడివాడ మున్సిపాలిటీ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

అమ్మము నోటీసు

ఆంధ్రప్రదేశ్, నల్గొండజిల్లా, భోనగిరిలో గల బాపు రామయాడ్‌పాండే భాటేశ్వర్‌రావ్ పండా రైస్ & ఆయిల్ మిల్లు అని పిలువబడే రైస్ & ఆయిల్ మిల్లు—అందుకు సంబంధించిన ప్లాంటు, మిషినరీ వగైరాలతోపాటు ఈ ఆస్తుల తాకట్టుదారులగు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌వారి బాకీలన్నిటికు, ప్రభుత్వమునకు రావలసిన బాకీలన్ను రాబట్టుటకు, భోనగిరి తహశీలుదారుగారిచే 5, మే 1965 తేదీ ఉ. 11 గంటలకు మిల్లు ఆవరణములోనే, బహిరంగ వేలము ద్వారా అమ్మకము జరుపబడును. పాటలో పాల్గొనదలచినవారు దీనికి సంబంధించిన ఇతర వివరముల భోనగిరి తహశీలుదారుగారినుండి మరియు ఆంధ్రప్రదేశ్ నల్గొండజిల్లా గజెట్ నెం. 26/తేదీ 1—4—65 నోటిఫికేషన్ చూసినగాని తెలిసికొనవచ్చును.

వేలము నోటీసు

ఈ దిగువ తెలుపబడిన టింబరు డిపోలోని లాట్లు లగ్గం మరియు అడ్డల్లి డిపోలలో 1965 మేనెల 13, 14 తేదీలలో, ప్రతి రోజూ మధ్యాహ్నం 12 గంటలనుండి వేలము చేయబడును.

వివరములు	డిపో	సుమారు పరిమాణము	వేలమువేయు తేది
1. మేలు రకము ఇంజలి టింబర్ డిపో లాట్లు	లగ్గం	19000 ఘ. అ.	13—5—65
2. టేకు రౌండ్ టింబర్ డిపోలాట్లు	,,	16000 ఘ. అ.	
3. మేలు రకం ఇంజలి టింబర్ డిపో లాట్లు	అడ్డల్లి	15000 ఘ. అ.	14—5—65

వివరములు కావలసినవారు యీ క్రింది నివద్దనుండి ఆఫీసు పనిచేయు ఏరోజైనా ఆఫీసు వేళలలో పొందవచ్చును.

చంద్రపూర్ 26—4—65 } యు బి. పాటిల్
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు,
సెంట్రల్ ఫారెస్టు డివిజను, చంద్రపూర్.

కావలెను

సెకెండరీ లేక హైయర్ గ్రేడ్ టీచర్ ట్రెయినింగు పాసైయున్న పూర్తి అర్హతగల తెలుగు స్త్రీ ట్రాయింగు టీచరు కావలెను. పురుషులుకూడా దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తులను 31—5—1965 తేదీకి ముందుగా కరస్పాండెంటు, ఎ.బి.సి.ం. ట్రెయినింగ్‌స్కూలు, నెల్లూరు—2 అం. ప్ర. వారికి పంపుచూ, ఒక కాపీ ఇన్‌స్పెక్టర్ అఫ్ గర్ల్స్ స్కూల్స్, నెల్లూరువారికికూడా పంపవలెను.

కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు మనుటకు న్యూస్ వెండర్లు కావలెను.
ఊరు: కామవరపుకోట. జిల్లా : పశ్చిమగోదావరి
మేనేజరు. ఆంధ్రపత్రిక

ప్రకటన

ఈ క్రింది అడ్రసు వారు 1956 సం. రం. కంపెనీల యాక్టు యొక్క 25వ జక్షను ప్రకారము బొనకొండ ఖాది అండు విలేజి ఇండస్ట్రీసు అసోసియేషన్, కంభం, అనుపేరుతో సంస్థను రిజిస్టరు చేయించ వలసినదిగా దరఖాస్తు పంపుకొని యున్నాము. ఇందుకు ఆక్షేపణయున్న యెడల 30 దినముల లోపల డిప్యూటీ సెక్రటరీ, ఇండస్ట్రీసు డిపార్టుమెంటు, హైదరాబాదు వారికి తెలుపు కొనవలసినదిగా ప్రకటించడ మయి నది.
(సం) గో. సుబ్బరాయగుప్త
చీఫ్ ప్రమోటర్
బొనకొండ ఖాది అండ్ విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్ కంభం, కర్నూలుజిల్లా

ప్రకటన

ఈ క్రింది అడ్రస్‌వారు 1956 సం. రం. కంపెనీ యాక్టు యొక్క 25వ సెక్షన్ ప్రకారం కోసిగి ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీసు అసోసియేషన్ కోసిగి అను పేరులో సంస్థను రిజిస్టరు చేయించ వలసిన దిగా ఖరతాస్తు పంపుకొని యున్నాము. ఇందులకు ఆక్షేపణ యున్న ఎడల 30 రోజులలో డెప్యూటీ సెక్రటరీ, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, హైదరాబాద్ వారికి తెలుపుకొనవలసినదిగా ప్రకటించడమైనది.
(సం) జి. రామయ్య
చీఫ్ ప్రమోటరు,
కోసిగి ఖాదీ అండ్ విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్ కోసిగి, కర్నూలు జిల్లా

సనభారతి గురుకులం

(ఉన్నత పనతి విద్యాలయం)

ఆదర్శ ప్రశాంత వాతావరణము ఏట్టిబలం [illegible] పాటశాల. [illegible] చక్కని పాటశాల. [illegible] పనతి సౌకర్యములు గలవు. ది. 16—6—1965 తేదీన తెరువబడును. 6వ తరగతి నుండి 11 తరగతివరకు (1st Form to VI Form ప్రవేశములకు.
6వ తరగతిలోనికి ప్రవేశ పరీక్షలు జూన్ నెలలో జరుగును.
6, 7, 8 తరగతులలో ఇంగ్లీషు మీడియమ్ సెక్షనులు గలవు.
కోరినచో ప్రాస్పెక్టసు ఉచితముగా పంప బడును
రాజమండ్రి 26—4—65 } కరస్పాండెంటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్కు (పాజెక్టు) డిపార్టుమెంటు

టెండరు నోటీసు No 2/65 66

ఈ క్రింద వివరించిన పనులకు సూపరింటెండింగు ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు, లింగంగుంట్ల, నరసరావుపేట పోస్టు, గుంటూరుజిల్లా వారిచే సీలువేసిన టెండర్లు 27—5—65 తేదీ సాయంత్రము నాలుగు గంటల వరకు కోరబడుచున్నవి.
I. పని పేరు.
(i) గుంటూరు బ్రాంచి కాలువ మై 0/1 + 440 నుండి మై 0/5 వరకు త్రవ్వుట.
(ii) గుంటూరు బ్రాంచి కాలువ మై 0/0 నుండి మై 0/1+440 వరకు త్రవ్వుట.
2. కంట్రాక్టు విధము : ౩2
3. ధరావత్తు సొమ్ము
అయిటము (i) రూ. 2,600/—
అయిటము (ii) రూ. 2,850/—
4. పని పూర్తి చేయ బడవలసిన కాలము
అయిటము (i) 9 నెలలు
అయిటము (ii) 9 నెలలు
5. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు సెట్టు ఒకటికి (అమ్మకపు పన్నుతో సహా)
అయిటము 1 : రు 10—20 మై
అయిటము 2 : రు 10—20 మై.
6. టెండరు షెడ్యూళ్ళ కొరకు, దరకాస్తులు చేరవలసిన ఆఖరు తేది : 22—5—65
II. టెండరు షెడ్యూళ్ళు కోరువారు స్పష్టపరచి తెలిసిన విధముగా వాటికరీదును "Pay and AccountsOfficer, Nagarjuna Sagar Project" Macherla వారి పద్దున State Bank of India లో గాని లేక State Bank of Hyderabad లో గాని, చెల్లించి పొందిన demand draft, సూపరింటెండింగు ఇంజనీరు, లింగం గుంట్ల సర్కిలు వారి కార్యాలయములోపొందు పరిచి 24-5-65 తరువాత టెండరు షెడ్యూళ్ళు పొందవచ్చును. ఈ సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.
ఎ. వి. రాఘవరాజు
సూపరింటెండింగు ఇంజనీరు.
నాగార్జునసాగర్ కెనాల్సుసర్కిల్, లింగంగుంట్ల, నరసరావుపేట (పోస్టు)

* * క్రీడారంగం * *

భారత్ కోల్ట్స్ బ్రిటన్ యాత్ర రద్దు

క్రికెట్ కంట్రోలు బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : భారత్ కోల్ట్స్ జట్టు ఈ మేనెలలో జరుప వలసి ఉన్న ఇంగ్లండ్ యాత్రను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు నిన్న రద్దు చేసింది. దీనితో భారత్ జట్టు యాత్ర విషయమై గత మూడు వారాలుగా ఉన్న అనిశ్చిత పరిస్థితి ఆశ్చర్యకరంగా అంత మొందింది.
బ్రిటన్‌కు వెళ్ళే ఆటగాండ్ర నయినను 20 సంవత్సరాలలోపు వారుమాత్రమే ఉండాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పట్టు బట్టిన భిన్నాభిప్రాయ యాత్రను రద్దు చేయాలని బోర్డు సర్వ సభ్య సమావేశం తీర్మానించింది.
బోర్డు అధ్యక్షుడైన బరోడా మహారాజు పట్లను, గౌరవ కార్యదర్శి అయిన చిన్నస్వామి పట్లను సర్వ సభ్య సమావేశం తన పూర్తి విశ్వాసాన్ని ప్రకటించిన ఫలితంగా వారిద్దరూ తమ పదవులకు ఉపసంహరించుకొన్నారు.
కోల్ట్స్ యాత్రను ఏర్పాటు చేసిన సి. జి. హోవర్డ్ (ఇంగ్లండ్)కు బోర్డు నిర్ణయాన్ని త్వరలో తెలియ జేస్తారు.

జైదీప్ ముఖర్జీ ఓటమి

రేగియో (ఇటలీ) ఏప్రిల్ 30 : అంతర్జాతీయ టెన్నిస్ పోటీల రెండవ రవుండ్‌లో భారతీయ ఆటగాడు జైదీప్ ముఖర్జీ మొన్న ఇక్కడ ఇటలీ ఆటగాడు గాటనో—డి—మాసో పై 1—6, 6—1 4—6 గేములలో వోడిపోయాడు.

ఐరోపా మండలం డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలు

లండన్, ఏప్రిల్ 30 : ఐరోపా మండలం డేవిస్‌కప్ టెన్నిస్ పోటీలు మొదటి రవుండ్‌లో సింగల్స్‌లో ఇజ్రేల్, బ్రిటన్‌లు చెరి ఒక మ్యాచ్‌ను గెల్చుకొన్నాయి.
బ్రిటిష్ ఆటగాడు రోగర్ టేలర్, ఇజ్రేల్ ఆటగాడు ఆడేర్‌షే పై 6—1, 6—0, 6—1 గేములతో గెలుపొందాడు.
రెండవ మ్యాచ్‌లో ఇజ్రేల్ ఆటగాడు ఎలిజార్ డేవిడ్‌సాన్, బ్రిటిష్ ఆటగాడు మైక్‌సాంగ్‌స్టర్‌ను 3—6, 2—6, 7—5, 7—5, 6—4 గేములతో వోడించాడు.

మైక్ ఎస్టీప్‌పై కృష్ణన్ విజయం

డల్లాస్, ఏప్రిల్ 29 : డల్లాస్‌క్లబ్ ఇన్విటేషన్ టెన్నిస్ పోటీలు మొదటిరౌండ్‌లో భారతీయ ఆటగాడు రామనాథన్ కృష్ణన్ మైక్ ఎస్టీప్ (డల్లాస్)ను 6—1, 6—0 గేములతో వోడించాడు.

—:o:—

పరారీ అయిన కారు డ్రైవర్ పటిష్ఠత

సొమ్ము స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 30 : ఫిరసిత్ ఆలీ అనే కారుడ్రైవరు, కారు యజమాని శ్రీ రామచంద్ర గుప్తాకు చెందిన 20 వేల రూపాయల లోక్కంతో సహా, కారులో పారిపోగా నగర కేంద్ర నేరపరిశోధక శాఖ విభాగం వారు అతనిని 24 గంటలలో పట్టివేశారు.
ఏప్రిల్ 26వ తేదీన శ్రీ గుప్తా కారులో ఒక విందుకు వెళ్ళారు. ఫిరసత్ ఆలీ కారు నడిపాడు. శ్రీ గుప్తా వద్ద 20 వేల రూపాయల లోక్కం కూడా ఉంది.
శ్రీ గుప్తా డ్రైవర్‌కు హోటల్‌లో భోజనం చేయవలసిందని డబ్బు ఇచ్చారు. నిందితుడు ఫిరసత్ ఆలీ సొమ్ము సంచి చూడగానే సొమ్ము అపహరించాలనే బుద్ధిపుట్టి, సొమ్ముతో పరారీ కావాలని నిర్ణయించుకున్నాడు. అతడు భోజనానికి వెళ్లకనూ యాకుత్‌పురా రైల్వేస్టేషన్ వద్ద కారును వదలివేశాడు. తన స్వస్థలమైన ఢిల్లీ వెళ్లిపోయినట్లుగా పోలీసులను పెడమార్గం పట్టించేందుకు అతడు ఈ విధంగా చేశాడు. అయితే ఇటు, అటూ వెళ్లాడు. ఇలా ఉండగా పోలీస్ అసిస్టెంట్ కమీషనర్ (నేర పరిశోధన) శ్రీ అల్తాఫ్ అహమ్మద్ వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. చివరకు ఫిరసత్ పంజాగుట్టలో పట్టుబడ్డాడు. పోలీసులు దాదాపు సొమ్ము అంతా పశపరుచుకున్నారు. నిందితుడు 500 రూపాయలు మాత్రమే ఖర్చు చేయకలిగాడు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఏప్రిల్ 30 : కె. జయప్రకాశ్‌రావ్ అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి, హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	70—72
2. పసు జొన్నలు	62—68
3. ఎర్ర జొన్నలు	56—59
4. మక్కలు	147—148
5. కందులు	84—90
6. ఎర్రకందులు (చిన్నవి)	73—75
7. పెసలు	75—92
8. మినుములు	62—68
9. అలసలు	
10. శనగలు	110—112
11. ఉలవలు	54.50—55
12. వెల్లుము	34—50
13. మిర్చి	160—205
14. చింతపండు	140—180
15. ఉలి గడ్డ	9—15.25
16. గోధుమలు	115—130
17. ఎర్ర గోధుమలు	90—92
18. మక్క గోధుమలు	105—108
19. కుసుమలు	68—72
20. నువ్వులు	140—190
21 ఇలాతి పలుకు చిన్నది	90—101
22. ఇలాతి పలుకు పెద్దది	140—144
23. ఆముదాలు	74—80
24. ప్రత్తిగింజలు	53—54
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	115—117
27. చిన్న కందిపప్పు	100—103
28. మినపప్పు	85—89
29. పెసరపప్పు	115—121
30. శనగపప్పు	135—138
31. సిరిశనగపప్పు	104—105
32. లంకపప్పు	
33. ధనియాలు	164—174
34. ఇలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 30 : సముద్రాల రాధువులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్‌బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 294-00
2. వెండి 10 గ్రాములు	రు. 3.00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఏప్రిల్ 30 :

వెండి కిలోగ్రాం	రు. 304—00
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 3.07

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడీ	రు. 230—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు	
నుసీరియర్ కోడై నాటాణి	రు. 92—00

ఆముదం

100 కిలోగ్రాములు	
తిరువత్తూరు	రు. 185—00

కొబ్బరినూనె

క్లీలన్ ఎం. ఎస్.	రు. 68—00
ఆర్గో	రు. 67—00
రాజా	రు. 67—00

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 37—00

ఇద్దరు బియ్యం వర్తకుల నిర్బంధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29 : బియ్యం అధిక ధరకు విక్రయించిన నేరానికి నాంపల్లికి చెందిన ఎమ్. ఆలీ, చాలకన్న అనే ఇద్దరు బియ్యం వ్యాపారులను 29వ తేదీన నేరపరిశోధక విభాగం సిబ్బంది నిర్బంధంలోకి తీసుకున్నారు.
అషిక్ ఆలీ క్వింటాల్ 127 రూపాయలు ఖరీదు గల అత్యంత మేలిరకం బియ్యాన్ని 225 రూపాయలకు విక్రయించాడు. బాలకృష్ణ అనే వ్యాపారి క్వింటాల్ 79 రూపాయలు ఖరీదు గల సాంబాలు బియ్యాన్ని 90 రూపాయలకు విక్రయించాడు.

జంతు ప్రదర్శనశాల సలహా సంఘం

జంతు ప్రదర్శన శాల సలహా సంఘం సమావేశం గ్రిఫీన్ సెక్రెటరీ జాయింట్ సెక్రటరీ పార్కులో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ. జలరామరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ పార్కులో స్వర్గీయ జవహర్‌లాల్ విగ్రహాన్ని నెలకొల్పేందుకు తీర్మానించారు.
అంతకు ముందు ఇటీవల పునరుద్ధరించిన ఒక భవనానికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.
విధుల కొరతవల్ల పార్కు సత్వరాభివృద్ధి కుంటు పడుతుందని, సలహా సంఘం అభిప్రాయం వ్యక్త పరచినది. ప్రస్తుత సంవత్సరం ఎక్కువ నిధుల కేటాయింపును సిఫార్సు చేయాలని తీర్మానించారు.

పంచదార వర్తకులపై నేరారోపణ త్రోసివేత

హైదరాబాదు, ఏప్రిల్ 29 : పంచదార బ్లాక్ మార్కెట్‌లో విక్రయించారని ఆరోపిస్తూ పంచదార కంట్రోలు ఉత్తర్వు, భారత రక్షణ నిబంధనల క్రింద సాగర్‌చంద్, ఆఖ్తర్‌ఖాన్ అనే వ్యాపారులపై నగర పోలీసులు అభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. సాగర్‌చంద్, ఆఖ్తర్‌ఖాన్ నిర్దోషులని, ఏడవ నగర మేజిస్ట్రేటు శ్రీ సత్యకుమార్ గత 27వ తేదీన తీర్పు ఇచ్చారు.
ముద్దాయిలు ఇద్దరూ పంచదార ధర నిర్ణయించిన ప్రకారం క్వింటాల్ 126 రూపాయలకు గాక, 170 రూపాయల వంతున విక్రయించినట్లు ప్రాసిక్యూషన్ వారు పేర్కొన్నారు. ప్రాసిక్యూషన్ తరపున ఆరుగురు సాక్షులను విచారణచేశారు.
కేసు నిరూపితం కాలేదని, ముద్దాయిలను విడుదల చేయాలని మేజిస్ట్రేట్ ఆదేశించారు. న్యాయవాదులు శ్రీ కె. వెంకట్రామయ్య, శ్రీ హమీద్ ఆలీ ముద్దాయిల తరపున వాదించారు.

రు 20 కోట్లతో వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి

ప్రత్యేకసంస్థ ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వం యోచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 30

అన్ని జిల్లాలలోను వ్యవసాయ పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేసేందుకు 20 కోట్ల రూపాయలతో ఒక సంస్థను నెలలోపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించినట్లు నేడిక్కడ తెలియ వచ్చింది.

చతుర్థ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఈ సంస్థ ఏర్పాటుకు, ఈ ప్రతిపాదనకింద రాష్ట్ర ప్రభుత్వం, ఖాదీమండలి, బ్యాంకులవంటి ప్రైవేట్ ఆర్థిక సంస్థలు తోడ్పడతాయి.
ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం చతుర్థ ప్రణాళికలోని ప్రాంతీయ ప్రణాళికక్రింద కేటాయించే 125 కోట్ల రూపాయల నుంచి అయిదుకోట్ల రూపాయలు ఇస్తుంది. ఖాదీ మండలి కూడా ఆ మేరకు యివ్వగలదని, ప్రైవేట్ బ్యాంకులు 10 కోట్ల రూపాయలు ఋణం యివ్వగలవని భావించబడుతున్నది.
బొంబాయి, కలకత్తాలలో అభివృద్ధి చెస్తున్న వ్యవసాయ పరిశ్రమ విభాగాలను పరిశీలించేందుకై అప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికిచెందిన ఒక ఉద్యోగుల బృందం అక్కడకు వెళ్లినది. అదేవిధమైన పరిశ్రమలను ఇక్కడ గ్రామీణ ప్రాంతాలలో చేపడతారు.
వ్యవసాయ ఉత్పత్తులు, ఆటవీ ఉత్పత్తులను ముడివస్తువులుగా వినియోగించుకొని ఈ విభాగాలు ఏర్పాటు చేసేందుకై, హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధన ప్రయోగశాలలు, తదితర సంస్థలు కొన్ని పథకాలను తయారు చేశాయి. ఆ పథకాలను ఈ ప్రతిపాదనక్రింద అభివృద్ధి చేయగలరని భావించబడుతున్నది. చతుర్థ పంచవర్ష ప్రణాళికలో సాధ్యమైనంతవరకు వివిధ జిల్లాలలో పది నుంచి 15 విభాగాలు ప్రారంభిస్తారు.
రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పారిశ్రామికాభివృద్ధి జరిపేందుకు, తూర్పు బెంగాల్ కాందిశీకులకు ఉపాధి సౌకర్యం కలుగజేసేందుకు వీలుగా, జాతీయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఆ ప్రాంతంలో త్వరలో విస్తృత పరిశీలన చేపట్టగలదని కూడా తెలియవచ్చింది.
రామగుండం ప్రాంత పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా, 1000 నుంచి 1500 మంది కాందిశీకుల సమస్యలను తీర్చేందుకు ఉజ్జాయింపుగా 1.5 కోట్ల వ్యయంతో చేనేతవాడ ఏర్పాటు చేస్తారు. ఇందుకు అయ్యే వ్యయంలో కనీసం 70 శాతాన్ని కేంద్రం భరించగలదని భావించబడుతున్నది.
రామగుండం ప్రాంతంలో భూమి, నీరు, విద్యుచ్ఛక్తి పుష్కలంగా లభ్యమయ్యేరీతిలో పారిశ్రామికాభివృద్ధికి ఈ ప్రాంతాన్ని ఎన్నిక చేశారు. ఈ ప్రాంతం నదిప్రక్కన వున్నందున తూర్పు పాకిస్తాన్ కాందిశీకులకు ప్రత్యేకాకర్షణగా వుంటుంది.

—:o:—

ఆర్థిక వ్యత్యాసాల తొలగింపు అవసరం

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29 : దేశంలో ఆర్థిక అసమానతల్లను తొలగించవలసిన అవసరం ఎంతైనా కలదని రాష్ట్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు విద్యుచ్ఛక్తి అవసరమనీ, వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తిని సక్రమంగా వినియోగించినట్లయితే ఉత్పత్తి పెరగగలదని ఆయన చెప్పారు.
కరీంనగర్ జిల్లా సిరిసిల్ల బ్లాకులోని పోతుగల్‌లో గత 22 వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసిన సందర్భంలో శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వము చేపట్టిన భారీ ప్రాజెక్టులను గురించి ప్రస్తావించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు అయ్యేటప్పటికి 30 లక్షల ఎకరాల భూమి సాగులోకి రాగలదని, 1967 జూన్ నాటికి అయిదు లక్షల ఎకరాలు సాగులోకి కొనిరాబడ తుందని ఆయన తెల్పారు.
జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. చొక్కారావు సభకు అధ్యక్షత వహించారు. పోతుగల్ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు. సిరిసిల్ల సమితి అధ్యక్షుడు శ్రీ రాజిరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ జానకిరామ్ కూడా ప్రసంగించారు.
జేగంపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి నాగనూరులో మంచినీటి సరఫరా పథకానికి కూడా మంత్రి శంకుస్థాపన చేశారు.

—:—

మంత్రి శ్రీ గురుమూర్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29 : రాష్ట్ర కార్మిక, రవాణా శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మే 6వ తేదీన ఇక్కడ నుంచి బయలుదేరి న్యూఢిల్లీ, వెడతారు. 7, 8 తేదీలలో రాష్ట్రాల సమాచార శాఖల మంత్రుల సమావేశంలో పాల్గొని 9వ తేదీన తిరిగి వస్తారు.

కాల్పుల విరమణ సమస్య: శాస్త్రి స్పష్టీకరణ

(1వ పేజీ తరువాయి)

వస్తుంది సమగ్రమైన ప్రకటన చేసే స్వేచ్ఛ తమకు ఉందనీ శ్రీ చవాన్ అన్నారు. ఈలోగా కచ్‌లో మన చర్య గురించి వివరించడం అక్కడి మన బలాల భద్రతకు హానికరమని శ్రీ చవాన్ అన్నారు. "రైట్" అని కొందరు కాంగ్రెస్ సభ్యులు అన్నారు. పాకిస్తాన్ దుష్ప్రచారం చేస్తున్నది. మనం దానికి లోను కాకూడదని శ్రీ చవాన్ అన్నారు.
శ్రీ శాస్త్రి తమ ప్రకటనలో ఇలా అన్నారు : కాల్పుల విరమణ ప్రతిపాదనను గురించి కొన్ని అపో



డొమినికన్ విప్లవంలో అమెరికా జోక్యం

విమానాలమీద అదనపు బలాల తరలింపు

రాజధానిలో అమెరికా నావికుల కాల్పులు

వాషింగ్టన్, ఏప్రిల్ 30 : డొమినికన్ రిపబ్లిక్‌కు ఇప్పటికే ఎంపి కౌకాదళ సిబ్బందితో మరి 2500 మంది సైనికులను విమానాల మీద తరలిస్తున్నట్టు అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

రాజధాని శాంటోడొమింగోలోని అమెరికా రాయబారి కార్యాలయంపై తిరుగుబాటు దారులు దాడి చేయగా అమెరికా నౌకాదళం వారు వారిపై కాల్పులు జరిపారు.

అమెరికా పౌరుల రక్షణార్థం తమ సైన్యాన్ని డొమినికన్ రిపబ్లిక్ పంపినట్టు, భద్రతా మండలికి అమెరికా ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్‌సన్ నిన్న ఒకలేఖ వ్రాశారు.

శాంటోడొమింగో నగరంలో శాంతి—భద్రతలు అసలే లేకుండా పోయినవని కూడా అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.

82వ వైమానిక దళానికి చెందిన రెండు పటాలాలు పారాట్రూప్ సైనికులు, రాజధాని నగరానికి సమీపంలో ఉన్న శాన్ ఇజ్రా విమానాశ్రయంలో దిగుతున్నవి. బుధవారం నాడు ప్రభుత్వం [illegible] 1000 మంది నౌకాదళ అధికారులు మరి [illegible] ఇమ్మని ఆదేశించింది. అమెరికా రాయబార కార్యాలయానికి రాయబార విభాగపు టెలిఫోన్ చేరి తెలుసుకొనగా, రాజధాని నగరంలోని ప్రధాన పోలీసు కేంద్రాల వద్ద సంఘర్షణలు సాగుతున్నట్టు అక్కడి ఉద్యోగి తెలియ జేశారు. గాయపడిన వందల కొలది స్త్రీ పురుషులను ఆసుపత్రులకు చేరుస్తున్నారన్నాడు. ఈ పరిణామం నామమాత్ర తిరుగుబాటు దారులకు—పోలీసులకు మధ్య సాగుతున్నది. తిరుగుబాటు దారులకు— ప్రభుత్వ సైన్యానికి మధ్య పెద్ద సంఘర్షణ ఇంతవరకూ జరగలేదు. ప్రభుత్వ సైన్యాలు రాజధానిలోని కీలక ప్రాంతాలను కావలా కాస్తున్నవి.

పోరు సాగుతున్నది

అమెరికా ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 29 : "శాంటో డొమింగోలో ప్రభుత్వ పక్ష సైనిక వర్గాలకు కమ్యూనిస్టులు మద్దతుగల తిరుగుబాటు సైనిక వర్గాలకూ మధ్య ఇంకా పోరు సాగుతున్నది" అని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి నేడు ప్రకటించారు.

ఇంతవరకూ 1400 మంది అమెరికన్ పౌరులను, ఇతర దేశస్థులను, అమెరికన్ నావికులు సురక్షితంగా తీరం చేర్చారని ప్రకటించారు.

నగరంలోని కీలక ప్రాంతాలలో పోరు సాగుతున్నది. అక్కడ పోరులో, కాస్ట్రో వర్గపువారు; ఒక బృందం రెండు కమ్యూనిస్టు దళాలు ఈ పోరులంలో ఉన్నారని, వారు తిరుగుబాటుదార్లకు నాయకత్వం వహిస్తున్నారో లేదో ఇంకా స్పష్టంగా తెలియటమ్లేదని, అమెరికా ప్రకటన పేర్కొన్నది.

అమెరికన్ నావికుల కాల్పులు

తిరుగుబాటు సేనలు అమెరికా రాయబార కార్యాలయాన్ని ముట్టడి చేయబోయినప్పుడు అమెరికన్ నావికులు పోలీసు కాల్పులు జరిపారు.

ఇది ఇలా ఉండగా భద్రతలమండలి అధికారంగా ఆమెరికా ఈ నేడు దేశపు కన్ రిపబ్లిక్‌లో ప్రవేశపెట్టనున్న తీర్మానం చేసింది.

శ్రీ జి. బి. పట్కీ

ఎ. ఐ. సి. సి. కోశాధ్యక్ష కార్యదర్శిగా నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : [illegible] కాంగ్రెసు సంఘం కోశాధ్యక్ష కార్యదర్శి భవానీప్రసాద్‌జుల్జీ స్థానానికి శ్రీ జి. బి. పట్కీ నియమితులైనారు. శ్రీ ప్రసాద్ రాజీనామా ఇచ్చిన కారణాన ఈ నియామకం జరిగింది. శ్రీ పట్కీ 1941 నుండి ఎ. ఐ. సి. సి. కార్యాలయంలో పనిచేస్తున్నారు.

డొమినికన్‌కు అమెరికా నౌకాదళం

వాషింగ్టన్, ఏప్రిల్ 29: డొమినికన్ రిపబ్లిక్‌లోని అమెరికన్లను, ఇతర విదేశస్థులను తరలించటానికి అమెరికన్ నౌకాదళం గత రాత్రి ఇక్కడకు వచ్చింది.

ఇటీవలే డొమినికన్‌లో కాస్ట్రో పద్ధతి కమ్యూనిజం వ్యాప్తి చెందకుండా నిరోధించటానికి నౌకాదళానికి ఉత్తర్వువ్యబడినట్లు సెనేట్ నాయకులు సన్నిహిత వర్గాలద్వారా తెలిసినట్లు న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ వ్రాసింది.

శాంటా డొమింగోలో సాగుతున్న హింసాత్మకపోరాటాల కారణం 400 మంది మరణించారని, 1200 మంది గాయపడ్డారనీ అక్కడి అధికారులు [illegible] తెలుస్తున్నది.

కంజార్ కోట నుంచి నిష్క్రమణ

పాక్ సంసిద్ధత

కరాచీ, ఏప్రిల్ 29 : కచ్—సింధ్ సరిహద్దు సమస్యపై పరిష్కారాన్ని సాధించే నిమిత్తం మంతనాలు ప్రారంభం కావటానికి వీలుగా, కంజార్‌కోట సమీపాన తమ అధీనంలోవున్న ప్రాంతంనుంచి (పాక్ పరిధి రంగం) భారీచేయటానికి పాకిస్తాన్ ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదని, అభిజ్ఞులైన దవుత్యవర్గాలవారు నేడు యిక్కడ పేర్కొన్నారు.

కంజార్‌కోట వివాదగ్రస్తమైన ప్రాంతానికి వెలుపల ఉన్నదని యిక్కడ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

కచ్‌బాడవ పరిస్థితిని అత్యంబంధమైన సైనిక రాజకీయ అంశాలను అధ్యక్షుడు, మంత్రివర్గ సభ్యులు నిన్న రావల్పిండిలో జరిగిన సమావేశంలో సమీక్షించారు.

బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ మోరిస్ జోన్స్ నేడు రాజధానికి వచ్చారు. బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ పంపిన ఒక సందేశాన్ని ఆయన తెచ్చినట్లు తెలిసింది.

హరిజనులకు నివేశన సలాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 29 : హరిజనులకు గృహ నిర్మాణానికై నివేశన స్థలాలు సేకరించేందుకు, నిజామాబాద్ జిల్లా పరిషత్తు అయిదవ స్థాయీ సంఘం [illegible]

12 కోట్ల ఖర్చుతో జింక్ శుద్ధి ఫ్యాక్టరీ

విశాఖపట్టణ ఏర్పాటుకు కేంద్రం సమ్మతి

4 నెలల్లో పోలెండ్ సాంకేతికనిపుణులరాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 30 :

12 కోట్ల రూపాయల ఖర్చుతో విశాఖపట్టణంవద్ద పోలెండ్ సహకారంతో నెలకొల్పనున్న తుత్తునాగం శుద్ధి ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం తన సమ్మతిని తెలియజేసింది.

ఈ ఫ్యాక్టరీకి అవసరమైన విద్యుత్తును, నీటిని చౌకధరకు సరఫరా చేస్తానని రాష్ట్ర ప్రభుత్వం హామీయిచ్చిన మీదట కేంద్రం దీని తుది నిర్ణయం చేసింది.

1971 వరకూ విద్యుచ్ఛక్తిబోర్డు ఫ్యాక్టరీకి సరఫరాచేసే విద్యుత్తుపై యూనిట్‌కు 5 పైసలంతగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ యిస్తుంది. ఆలోపటికి దీనుపయోగపడు జల విద్యుత్ ప్రాజెక్టు ప్రారంభమవుతుంది.

ఫ్యాక్టరీ నాలుగు సంవత్సరాలలో పని ప్రారంభించవలసిన తలుస్తున్నది. ఇలోగా నాలుగు నెలలో పోలెండ్ సాంకేతిక నిపుణుల బృందం ఏరికోరిన నిమిత్తం రాష్ట్రానికి రాగలదని తలుస్తున్నారు.

పైలట్ ప్లాంటు పారి—కమ్యూనికున్ పరిశీలన ఫ్యాక్టరీ హైదరాబాదులో స్థాపించటం దాదాపు నిశ్చయమైనట్లయింది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 250 ఎకరాల భూమిని ఇవ్వటానికి సంసిద్ధత కనబరిచింది. ఈ ప్రాజెక్టు కూడా చెప్పుకోదగ్గదిగా పెద్దదేనని తెలుస్తున్నది.

చైనా. రష్యా వాణిజ్య ఒప్పందం

విమానాలు, హెలికాప్టర్లు పెకింగ్‌కు సరఫరాకు ఏర్పాటు

మాస్కో, ఏప్రిల్ 30: 1965 సంవత్సరకాలానికి చైనా, రష్యాల వాణిజ్య ఒప్పందంపై నిన్న సంతకాలు చేశాయి.

ఈ ఒప్పందాన్ని పురస్కరించుకుని చైనాకు యంత్ర పరికరాలను, విమానాలను, హెలికాప్టర్లను, మోటారు కార్లను, ట్రాక్టర్లను సరఫరా యంత్రాలను, పిడి భాగాలను, రసాయనిక పదార్థాలను, ఇనుమును, తదితర లోహాలను రష్యా సరఫరా చేస్తుంది.

రష్యాకు నేత్ర వస్త్రాలను, పాడి పరిశ్రమ ఉత్పత్తులను, పొగాకులను, ముడి ఖనిజాలను, చైనా సరఫరా చేస్తుంది.

వెనడాలో శ్రీ శాస్త్రి పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి [illegible] ఆహ్వానం మేరకు [illegible] ఆయన [illegible] "మాయిల్" [illegible] ఆయన [illegible] శ్రీ శాస్త్రి [illegible] ఆ పత్రికలు [illegible]

న్యూయార్క్ ప్రత్యేక టెలిఫోన్

న్యూయార్క్, ఏప్రిల్ 30 :

[illegible]	31.10
[illegible]	

చైనా, పాక్ ఘర్షణపై మధ్యవర్తిత్వం

పిలిప్పైన్స్ సంసిద్ధంగా ఉన్నట్లు అధికార ప్రకటన

మనిలా, ఏప్రిల్ 30 : భారత, పాకిస్తాన్ దేశాలు రెండూ కోరితే వీటి మధ్య జరిగిన సరిహద్దు సంఘర్షణ పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించడానికి ఫిలిప్పైన్స్ సంసిద్ధంగా ఉన్నదని విదేశాంగ మంత్రి హారాలాంబెడెజా ప్రకటించారు.

మధ్యవర్తిత్వం వహించడానికి ఫిలిప్పైన్స్ సంసిద్ధంగా ఉన్నట్టు వెలువడిన వార్త లన్నీ ప్రస్తావనా పరమైనవేనని శ్రీ మెండెజా పై విధంగా అన్నారు.

"మధ్యవర్తిత్వం చేయడానికి మేమప్పుడూ సంసిద్ధమే" అని ఆయన అన్నారు.

కచ్ సంఘర్షణలపై రష్యా వైఖరిలో మార్పు

తప్పంతా పాకిస్తాన్‌దేనని ఇజ్వెస్తియా విమర్శ

మాస్కో, ఏప్రిల్ 30 :

"వివాదగ్రస్తమైనదని" ఇరిగిజీస్తాన్ ప్రాంతంలోకి పాకిస్తాన్ ముందుగా సేనలను తరలించిందనీ, భారత్—పాక్ సాయుధ సంఘర్షణకు ఆ చర్యే దారి తీసిందనీ సోవియట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా వ్యాఖ్యానించింది.

సోవియట్ పత్రికలు భారత, పాకిస్తాన్, ప్రభుత్వాల ప్రకటనలు రెండింటినీ ప్రచురిస్తూనే ఉన్నప్పటికీ, సియాటో, "సెంటో" రక్షణ వ్యవస్థలతో సంబంధం లేని దేశమైన పాకిస్తాన్ అమెరికా నుండి పొందిన టాంకులు మొదలుగా గల ఆయుధాలను ఉపయోగిస్తున్నదనే విషయం సోవియట్ వర్గాలు గమనించినట్టు వ్యక్తమవుతున్నది.

ఈ సంఘర్షణను సోవియట్ వర్గాల వారు ఖండిస్తున్నట్టు తెలుస్తున్నది.

పశ్చిమ రాజ్యాల జోక్యం లేకుండా ఈ వివాదాన్ని భారత్ పాకిస్తాన్‌లు శాంతియుతంగా పరిష్కరించుకో గలవనే ఆశాభావాన్ని కూడా వారు వ్యక్తపరుస్తున్నారు.

వియత్నామ్‌లో అమెరికా జరుపుతున్న దురాక్రమణ నుండి ప్రపంచ ప్రజల దృష్టిని మరల్చడానికి కచ్ సంఘర్షణ తోడ్పడ గలదని ఇజ్వెస్తియా విమర్శించింది.

కచ్ ప్రాంతంపై పాక్ దురాక్రమణ గురించిన వాస్తవిక సమాచారాన్ని శుక్రవారం భారత రాయబార కార్యాలయం సోవియట్ ప్రభుత్వానికి తెలియజేసినట్టు తెలుస్తున్నది.

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రకటనలను సోవియట్ పత్రికలు సవివరంగా ప్రచురిస్తున్నాయి. సరిహద్దు సంఘర్షణపై పాక్ అధ్యక్షుని ప్రకటనలను క్లుప్తంగా మాత్రమే ప్రకటిస్తున్నాయి.

సంఘటనల ఫలితంగా ఏర్పడిన క్లిష్ట పరిస్థితిని పురస్కరించుకొని పశ్చిమ రాజ్యాలు జోక్యం కల్పించుకొనే మాదిరిగా వ్యక్తమవుతున్నట్టు కూడా ఇజ్వెస్తియా పేర్కొన్నది.

వివాద పరిష్కారానికి మధ్య వర్తిత్వం, సహాయపడానికి బ్రిటన్ తమ సంసిద్ధతను తెలిపినదనే వార్తను ఉదహరిస్తూ భారత—పాక్ విభజన నాడే బ్రిటన్ నాటిన విష బీజాల దృష్ట్యా నేడే మధ్య వర్తిత్వం వల్ల కలిగే ఫలిత మేమిటో ఊహించడం కష్ట సాధ్యం కాదని ఇజ్వెస్తియా వ్యాఖ్యానించింది.

పాక్ విదేశాంగ శాఖా అధికార ప్రకటనను ఉదహరిస్తూ వివాద గ్రస్త ప్రాంతంలోకి పాకిస్తాన్ సేనలను తరలించిన విషయం కూడా ఇజ్వెస్తియా పేర్కొన్నది. [illegible] పాకిస్తాన్‌కు సరిహద్దుగా ఉన్న దేశాలు ఆరు మైళ్ళ దూరాన ఉన్న బియర్‌బెట్ వద్ద పాకిస్తాన్ సైన్యాలను భారత్ దళాలు తీవ్రంగా ప్రతిఘటించిన విషయం ఈ పత్రిక పేర్కొన్నది.

ఆ పత్రిక ఇంకా ఇలా పేర్కొన్నది:

పాకిస్తాన్‌కు చెందిన కనీసం ఆరు టాంకులు నైనా భారత దళాలు ధ్వంసం చేశాయి.

భారత సేనలను యుద్ధానికి సన్నద్ధం కావలసిందిగా రక్షణ మంత్రి శ్రీ చవాన్ ఆదేశించినట్టు పార్లమెంటులో ప్రకటించారు. అయినప్పటికీ చర్చలకు సంసిద్ధమేనని ఆ మరుసటిరోజే భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ప్రకటించారు. "సాయుధ సంఘర్షణ విస్తృతం కావడం మా అభిమతం కాదు. కాని మా సరిహద్దులను మేము రక్షించుకోవడం సహజం." అని భారత ప్రభుత్వం ప్రకటించింది.

భారత మంత్రి వర్గ అత్యవసర సమావేశాలను, శాంతియుత చర్చల ద్వారా వివాద పరిష్కారానికి సంసిద్ధంగా ఉన్నట్టు ఆయూబ్‌ఖాన్ చేసిన ప్రకటనను కూడా ఆ పత్రిక ఉదహరించింది.

—:o:—

వాషింగ్టన్ రాష్ట్రంలో భూకంపం

ముగ్గురి మృతి

సీయాటిల్, ఏప్రిల్ 30 : వాషింగ్టన్ రాష్ట్ర మంతటా నిన్న సంభవించిన భూకంపం ఫలితంగా ఒక స్త్రీతో సహా ముగ్గురు మరణించారు. ఇందులో స్త్రీ భూకంపంవల్ల గుండెపోటు వచ్చి చనిపోయింది. మిగిలిన ఇద్దరు పెద్ద రాళ్ళు పడడంతో ప్రాణాలు కోల్పోయారు.

భూమి మొత్తం 45 సెకన్ల సేపు కంపించింది. 1949 తర్వాత సంభవించిన భూకంపాలలో ఇదే పెద్దదని పసిఫిక్ సీస్మోలజీ పరిశోధనాలయం పేర్కొన్నది.

ఇలిపేయా మెట్రోకైన 12 నిమిషాల దూరం దాటి ఉన్నాయి. సీయాటిల్‌లో కంతి పాక్యాలు దెబ్బతిన్నాయి. గోడలు పడిపోయినవి.

ఎవరెట్‌లో పోలీసు రేడియో టవర్ కూలిపోయింది.

—:o:—

నాగశాంతి చర్చలు

మే 4న ప్రారంభం

షిల్లాంగ్, ఏప్రిల్ 30: నాగాలు శాంతి చర్చలు మే 4వ తేదీనుండి తిరిగి కొనసాగుతాయి. నాగాలాండ్‌లో కాల్పుల విరమణ గడువును పొడిగించడమనే ఈ చర్చలలో ప్రధానాంశం కాలేదని శాంతి సంఘం సభ్యులైన శ్రీ వి. వి. నాథన్, రెవరెండ్ మైకేల్ స్కాట్ నిన్న ఈ విషయం ప్రకటించారు.

అనుబంధ పరిశ్రమలు

కేంద్రంతో మంతనాలకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 30 : హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంవంటి పెద్ద పరిశ్రమలు, వాటి అనుబంధ లఘుపరిశ్రమల పెరుగుదలకు అంతగా దోహద పడ్డవి లేవని అఖిల భారత ఉత్పత్తిదారుల సంఘం నిపుణుల బృందం చేసిన ప్రకటన దృష్ట్యా, హైదరాబాదులోని సింథెటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీ, భారత భారీ విద్యుత్ ఫ్యాక్టరీలకు అనుబంధంగా లఘుపరిశ్రమలు ఏర్పాటుచేసే అవకాశాలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో మంతనాలు జరపటానికి నిశ్చయించింది.

సింథెటిక్ డ్రగ్స్‌ఫ్యాక్టరీకి అవసరమైన 20 పదార్థాలను అనుబంధ పారిశ్రామిక ఫ్యాక్టరీలు సరఫరా చేయగలవని, విజయవంతమైన పరిశీలనద్వారా తెలిసింది. వాటిని ఫ్యాక్టరీలరంగంలో స్థాపించటానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

భారీవిద్యుత్పరికరాల ఫ్యాక్టరీల విషయంలో కూడా లుదేవిధమైన పరిశీలన జరగాలని ప్రతిపాదించబడింగానీ, లఘుపరిశ్రమలద్వారా తమకు సరఫరా కావలసినవి ఏమిటో ఫ్యాక్టరీ అధికారులు యింతవరకూ చూపించలేదు.

విశాఖపట్టణంవద్ద నౌకలకు ఉపయోగించే డీసెల్ ఇంజన్లను ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని నెలకొల్పటాన్ని సాధించేందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యింకా ప్రయత్నిస్తూనే ఉన్నది. ఇలే కొచ్చిన్‌లో సంలోక నౌకానిర్మాణ కేంద్రం స్థాపించబడనున్నందున, విశాఖకూ, ఆ ప్రదేశానికి మధ్య కొంత పోటీ ప్రారంభమైనట్లు తెలుస్తున్నది.

—:o:—

మరో ఉక్కుఫ్యాక్టరీకి

అవకాశం

లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : భారత్‌లో ఉక్కు కర్మాగారం స్థాపనకు అవకాశాలను గురించి పరిశీలించడానికి జర్మన్, ఫ్రెంచి వర్గాలు కొన్ని ఆసక్తి చూపుతున్నవి.

ఉక్కు, గనుల శాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు లోకసభలో ఈ సమాచారం వెల్లడిస్తూ తగు షరతులపై ఆర్థిక సహాయం లభించినట్లయితే ఈ సహకారాన్ని సునం అంగీకరించ గలమని అన్నారు.

అయితే ఆ వర్గాల నుంచి ఇంకా నిర్దిష్టమైన ప్రతిపాదనలేవీ రాలేదని చెప్పారు.

కొన్ని అనుబంధ ప్రశ్నలకు మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమాధానమిస్తూ ఈ వర్గాలు, ప్రభుత్వ మధ్య ఇంతవరకు చర్చలు జరగలేదన్నారు.

కొన్ని భారీ ఉక్కు కర్మాగారాల స్థాపన విషయం లోగడ అనుభవం దృష్ట్యా, విదేశీ సహాయం అవసరం కాకుండా కొత్త కర్మాగారాలను భారత్ నెలకొల్పుతుందా ? అని ప్రశ్నించగా, మనకు ఎవరైనా ఆర్థిక సహాయం అంద జేసినట్లయితే భారతీయ ఇంజనీర్లు స్వంతంగా ఉక్కు కర్మాగారాలు నెలకొల్ప గలరని శ్రీ రెడ్డి తెలిపారు.

—:o:—

పేటెంట్ చట్టం

సవరణ

మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : పేటెంట్ల చట్టంలో మార్పుల విషయాన్ని ప్రభుత్వం సక్రమమైన పద్ధతిలో పరిశీలించి అవసరంబంధగలదని కేంద్ర పెట్రోలియం, కెమికల్స్ శాఖామంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ నేడిక్కడ చెప్పారు.

అఖిలభారత ఔషధ ఉత్పత్తిదారుల మహాసభను శ్రీ కబీర్ ప్రారంభోత్సవం చేస్తూ ఈ ఏకస్థ విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వహించబోదని, ఈ శాసనాన్ని రద్దుచేయడంవంటి తీవ్రచర్యలు ఏమైనా తీసుకున్నట్లయితే దేశ శ్రేయస్సుకు హానికరం కాగలదని ఆయన చెప్పారు.

సవరణ బిల్లును త్వరలో పార్లమెంటులో ప్రవేశపెడతారని ఆయన తెలిపారు.

కల్తీ మందుల ఉత్పత్తిని గురించి ప్రస్తావిస్తూ దీనిని అరికట్టవలసిన బాధ్యత ఉత్పత్తిదారుల సంఘంపై కలదన్నారు.

మందుల ధరలు పెరుగకుండా చూడవలసిందనికూడా ఆయన ఉత్పత్తిదారులకు విజ్ఞప్తి చేశారు.

మెజాగావ్, ఏప్రిల్ 30 : మంగళవారం నాడు ఇక్కడ సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో 100 దుకాణాలు పూర్తిగా దగ్ధమైపోయాయి. స్థానిక వ్యాపారులకు నష్టాలు అగిలాయి.

గిలిత్-సింకియాంగ్ ప్రాంతీయ బిడారిమార్గం పునరుద్ధరణకై పాక్-చైనా చర్చలు

కరాచీ, ఏప్రిల్ 30 : గిలిత్—సింకియాంగ్ సంబంధాల ప్రాచీన కాలపు బిడారి మార్గాన్ని పునరుద్ధరించే విషయమై పాకిస్తాన్, చైనాలు చర్చలు జరుపుతున్నట్టు పాకిస్థాన్ ప్రకటించింది. అక్రమిత కాశ్మీరు ప్రాంతాలు సరిహద్దు సమీపంలో ఇటీవల తాము కూడుకున్నట్టు ఒప్పుకుంటూ 750 చదరపు మైళ్ళ మేరకుండే చైనా తమ రక్షణ బలాలను ఉపసంహరించుకొన్నదనీ, ఆ ప్రాంతంలో పాక్ సరిహద్దు రక్షణదళాలు ప్రవేశించాయనీ కూడా ఈ ప్రకటన పేర్కొంటున్నది.

పండిత శ్రీ గోపాలాచార్యులవారి

ఓషధామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు-17

తెల్ల వెంట్రుకలుండవు

గుడదం జుట్టు తప్పనిసరి అని "మా కేశ్ ఆయిల్" ఆయుర్వేదిక్ సెంట్రల్ ఆయిల్ తెల్ల వెంట్రుకలన్నిటినీ మాయమయ్యేటట్లు తీర్చి వానిని నల్లగా మార్చి, అందమైన నల్లని వెంట్రుకలే వచ్చును. రసాయనిక జ్ఞానకర్తృ వెంటనూ పుష్కలపరచును. లాభంపొందినవారు 1000 స్థానాలలో మాకు వ్రాసియున్నారు. అర్థం కేంద్ర ధరలు వారు. ధర 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

మ్యాన్స్‌ఫీల్డ్

కండ బలంగల టైర్



అధిక బలం, అధిక భద్రత, అధిక మైళ్ల నడక కోసం

ట్రక్ టైర్ నుంచి మీకు ముఖ్యంగా కావలసింది ఏమిటి? దృఢత్వం, గట్టితనం...కందకం! మ్యాన్స్‌ఫీల్డ్ కొనండి—కందకం గల టైర్. □ ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ మన్ను ప్రత్యేక గుర్తు వహించి ఉనికిలో ఉంటుంది. ప్రమాణమును పరిపక్వ యుండేటట్లు. అంతేకాదు పైగా వచ్చేదు అధిక తిరుగు...అధిక దృఢత, అధిక మైలవడక, ఎక్కువసేపు టైర్ చేయు అనుకూలత, అధిక రబ్బరువల్ల పొదుపు శక్తి పనిచూపుతుంటుంది.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు: ట్రక్కులకు, 'సర్జి హైలోర్', 'హెచ్.డి.', బస్సుకు, 'ట్విన్ క్రిడ్', కారుకు, 'ట్విన్ క్రిడ్', కంకర్ మ్యూజియంలకు మరియు హెచ్.డి. సైకిళ్ళకుకూడా ఇవ్వగలరు.

ప్రత్యేకంగా తయారు చేయబడిన షోల్డర్: అత్యధిక దృఢత, దీర్ఘకాల మన్నిక కోసం ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరు మన్నికలో రోలింగ్ ఇవ్వగలదని.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఎ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ వద్ద నిర్మింపబడినది.

ఈ సంవత్సరములు టైర్ పరిశ్రమలో మేటి కంపెనీ

MRF

ట్విన్ టస్కర్

వస్త్రాలేనా...

కళ్లు మూసుకొని కొనవచ్చును!



మీరు కోరే నాణ్యత, మన్నిక ట్విన్ టస్కర్‌లో కనిపిస్తాయి....

మధురై మిల్లుల పోలా. కీర్తిప్రతిష్ఠలతో తులతూగే దివ్యమైన యీ వస్త్రాలమీద మీరు నిశ్చింతగా ఆధారపడవచ్చును. ట్విన్ టస్కర్ 'డ్రిల్' రకాలూ, ఇతరమైన 'కేంబ్రిక్' రకాలు గట్టివి కొనండి. చిరకాలం నున్నతనాలుకూడా. ఎన్ని పుటకులు పడినా, వస్త్రంలోని నైపుణ్యమూ నాజూకుతనమూ తగ్గవు. ట్విన్ టస్కర్‌ను గుర్తుంచుకోండి—అంతట సరసమైన ధరలకు ఇంతటి నాణ్యతకల మరేవస్త్రాలూ లభించవు.

బ్రాండెడ్ ట్విన్ టస్కర్ డ్రిల్ రకం వాడుకోవచ్చును. బ్లౌజులకు, లాల్చీలకు, పైజామాలకు, దుంగు గలీజులకు, పరుపు గలీజులకు సన్నని, తెల్లని, అందమైన 'కేంబ్రిక్' వాడండి.

ట్విన్ టస్కర్ తయారుచేయుచున్న సరికొత్త రకాలకోసం ఎదురుచూడండి.

మధురై మిల్స్ కంపెనీ లిమిటెడ్, మధురై.

నాణ్యతగల నూలుకు ప్రపంచ ప్రసిద్ధి పొందినది.

మేనేజింగ్ ఏజెంట్లు: ఏ. & యస్. హార్వే లిమిటెడ్.

హార్వే

ట్విన్ టస్కర్

డ్రిల్ కేంబ్రిక్

మధురకు చేరిన హార్వేస్

S-183/MMC/32 A TEL

గంటం పంచాంగం

శ్రీ విశ్వావసువు సం. చైత్ర బ॥ అమావాస్య 1965 మే. మే 1 శనివారం అది॥ అమావాస్య: ఉ॥ 5–42 ఉత్తర 10–11 వర్జ్యం: ఉ. 6–9 మొదలు 7–46 వరకు రా. 7–38 మొదలు 9–13 వరకు.

1965 మే. మే 2 ఆదివారం అది॥ పాడ్యమి: సా. 4–34 ; భరణి ఉ. 9–54; వర్జ్యం: రా. 9–31 మొదలు 11–4 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకుటకి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసువామ సం. చైత్ర బ॥ అమావాస్య
శనివారం

అమెరికా ఆయుధాలు

—:o:—

కచ్ ప్రాంతంపై పాకిస్తాన్ బాహాటంగా దురాక్రమణ ప్రారంభించిందంటే, అందుకు అమెరికా కూడా కొంతవరకు కారణమని చెప్పక తప్పదు సెంటో, సీటో లలో సభ్య రాజ్యంగా చేరినది లగాయతూ, పాకిస్తాన్‌కు అమెరికా ఎఫ్ 104 రకం విమానాలు ఏహా అధునిక [illegible] ఆయుధ బలాన్ని అపా [illegible] సమకూర్చి పెట్టింది. ఈ [illegible] అలం హాజం లేనిదే, [illegible] పెద్ద దేశ [illegible] ఈ దుస్సాహ [illegible] బడిగజ్జి తంత్రేది కాదు.

[illegible] మొదటినుంచి భారత ప్రభుత్వము పాకిస్తానికు [illegible] ఆయుధ సహాయంపై [illegible] ప్రయోగదాళనలను వ్యక్తం [illegible] స్తూనే వచ్చింది. భారత దేశమే తనకు ప్రధమ విరోధి అని పాకిస్తాన్ అనేక పర్యాయాలు ప్రకటించినందున ఆయుధాలను అమెరికా ఆశించినట్లు గాక, భారత్‌పై ప్రయోగించడానికే పాకిస్తాన్ సేకరించుకొంటున్నదని మన ప్రభుత్వం అమెరికన్ అధికారులకు పదే పదే తెలియజేసింది. అందుకు కొన్ని దాఖలాలు చూపింది. అయినా మన భయం నిరాధారమని వారు కొట్టివేశారు. ఈ విషయంలో మరీ తమ వైఖరిని విశదం చేయాల్సి వచ్చినప్పుడు శుష్కమైన హామీలతో డొరడించాలని ప్రయత్నించారు

ఇప్పుడు కచ్ ప్రాంతం దురాక్రమణలో పాకిస్తాన్ అమెరికా తుపాకులు, శత ఘ్నులు మాత్రమే గాక టాంకులను సైతం ఎలా వినియోగిస్తున్నదీ ఫొటోలతో సహా మన ప్రభుత్వం అమెరికాకు చూపగా, ఈ టాంకులు తమవేనని అమెరికన్ అధికారులు ఒప్పుకోక తప్పలేదు. కచ్‌లో పాకిస్తాన్ సాగిస్తున్నది ఆత్మరక్షణ పోరాటంగా తాము పరిగణించడం లేదనీ, తాము చ్చిన ఆయుధాలు ఈ పోరాటంలో వినియోగించడం తగదని తమ సైనిక ముఖ్యాన్ని పాకిస్తాన్‌కు తెలియజేసినట్లు అమెరికన్ అధికారి నుంచి రాయబారితో చెప్పారు. అంతవరకు సంతోషించ తగినదే కాని ఇందువల్ల ఏ మాత్రం ఫలితం ఉంటుందన్నదే ప్రశ్న.

ఇప్పటికీ అమెరికాలో కొందరు అధికార్లు పాకిస్తాన్ కమ్యూనిస్టు వ్యతిరేక దేశమని, పాకిస్తాన్‌ను ఇంకా బలపరచి, [illegible] ఆయుధాలను అధునికం చేయాలని చెబుతూ ఉంటే మాన్పి బట్టి, పైనా పాకిస్తాన్లు కలయికి స్వభావంగాని, అగ్నేయానియాలో పరిణామాలు గాని అమెరికాకు అర్థంకాలేదని అనుకోవాలా? అగ్నేయానియాలో స్వేచ్ఛా ప్రజాస్వామ్యాలు సురక్షితంగా ఉండాలన్నా, కమ్యూనిస్టు దురాక్రమణ నివారితం కావాలన్నా, తమకిన్నా పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం బలంగా భద్రంగా ఉండాలని పైనా దండయాత్ర సందర్భంలో అమెరికా నాయకులు తమ దృఢాభిప్రాయాన్ని వెల్లడించారు. అయితే ఇప్పుడు పైనా మద్దతు అందునా అమెరికా అయుధబలంతో భారత స్వాతంత్ర్యానికి పాకిస్తాన్ ముప్పుతెచ్చి పెడుతున్నప్పుడు అమెరికా కర్తవ్యమేమిటి? "పాకిస్తానికు మేము సహాయం చేస్తున్న ఆయుధాలను భారతదేశాన్ని దెబ్బకొట్టేందుకు వినియోగించే పక్షంలో అమెరికా పాకిస్తాన్ సంబంధాలు తెగిపోగలవు, దురాక్రమణే జరిపేట్లయితే అమెరికా భారతదేశాన్నే బలపరుస్తుంది" అని కీ॥ శే॥ డుల్లెస్ ఏదేళ్ళక్రితంఇచ్చిన హామీని అమెరికా ప్రభుత్వం జ్ఞాపకం చేసుకోడం మంచిది. పాకిస్తాన్‌తో సంబంధాలు తెంపుకోవాలని, భారత్ పక్షాన చేరి పాకిస్తాన్‌తో పోరాడాలని మనం ఇప్పుడు కోరడం లేదు. కచ్‌లో పాక్ పోరాటం ఆత్మరక్షణకు గాదని అమెరికా విశ్వసించడం చేత అక్కడ దురాక్రమణ కిట్టి పెట్టి వెంకట మల్లాల్లిందికా చెప్పాలని, మాట వినినట్లయితే తాము చ్చిన ఆయుధ సామగ్రిని ఉపసంహరించాలని మాత్రమే కోరుతున్నాం. మనుగడ యావత్తూ తనపై ఆధారపడి ఉన్న పాకిస్తాన్ విషయంలో మాత్రమైనా అమెరికా నాయకుల హామీలు శుష్కప్రియాల క్రిందే జమ అవుతాయి.

—:o:—

నెహ్రూ పర్యంతి

సముచిత రీతిని జరుపాలని

పి.సి.సి. లకు కామరాజ్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ రాష్ట్రాల శాఖ సభా పక్షాల నాయకులకు, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్షులకు ఒక లేఖను వ్రాస్తూ మే నెల 27వ తేదీన జవహర్ లాల్ నెహ్రూ తొలి పర్యంతిని సముచిత రీతిని జరుపవలసిందిగా కోరారు.

మన మహానాయకుని, ఆశయాలు, లక్ష్యాల సాధనకు గట్టిగా పని చేయగలమని ఆ రోజున శపథం చేయడం మన కర్తవ్యమని ఆయన అన్నారు.

నెహ్రూ ఆశయాలను, విధానాలను శ్రీ కామరాజ్ వివరిస్తూ, భాషా విభేదాల వల్ల ప్రాంతీయ తత్వాలవల్ల, అదివర ఆంతరిగిక కలతల వల్ల ఏ జాలిలో అయినా విలకలు వచ్చినట్లయితే దాని మనుగడ కష్టమని చెప్పారు.

రెండు అణురియాక్టర్లతో విమాన వాహక నౌక

నిర్మాణానికి అమెరికాసంకల్పం: శ్రీ మెక్‌నమారా వెల్లడి

వాషింగ్టన్, ఏప్రిల్ 30 : రెండు అణుశక్తి రియాక్టర్లతో పని చేసే విమాన వాహక నౌకను అమెరికా త్వరలో నిర్మించవచ్చునని రక్షణ మంత్రి శ్రీ రాబర్ట్ మెక్ నమారా సూచన ప్రాయంగా తెలియజేశారు.

ఫిబ్రవరి 19వ తేదీన జరిగిన సాయుధదళాల సంఘం లభ్య సమావేశంలో శ్రీ మెక్ నమారా మాట్లాడుతూ, రియాక్టర్ నిర్మాణంలో ఇటీవల సాధించిన పురోగతి దృష్ట్యా రెండు రియాక్టర్లతోనే విమాన వాహక నౌకను నిర్మించవచ్చునన్న విశ్వాసం కలిగిందని చెప్పారు. ఈ నౌక నిర్మాణం 1967లో ప్రారంభం కావచ్చును.

ప్రస్తుతం ఉన్న అణుచోదిత నౌక "ఎంటర్ ప్రైజ్"కు అదనంగా ఇప్పుడానికి నిర్మించి రియాక్టర్లను ఆధునికమైనవిగా శ్రీ మెక్‌నమారా అన్నారు.

సరిహద్దు తగాదాలు: పాకిస్తాన్ వ్యూహం

కచ్‌లోని ప్రాంతంపై పాకిస్తాన్ ఆకస్మికంగా శత్రుపక్షాలు ప్రారంభించింది. సరిహద్దు విధానం విషయంలో పాకిస్తాన్ అదర్శవంతమైన మిత్రోక నిదర్శనం. 1947లో జరిగిన జాతీయజన పరిణామం భారత్, పాకిస్తాన్‌ల మధ్య సుదీర్ఘమైన సరిహద్దు ఏర్పడింది. సరిహద్దు విషయంలో పాకిస్తాన్ విజ్ఞత పూర్వకమైన సహకారాత్మకమైన విధానాన్ని అనుసరించి ఉపఖండం శ్రేయస్సుకు పాటుపడగలదని ఆశించాం. సరిహద్దు పొడవునా భారత్ ఎంతో సౌమ్యంగా వ్యవహరిస్తుంటే పాకిస్తాన్ మాత్రం ఈ సరిహద్దును ఉద్రిక్తతకు రెచ్చగొట్టడానికి వినియోగించుకోవటం ప్రారంభించింది. తన జాతీయ, అంతర్జాతీయ ప్రయోజనాలను సాధించుకోవటానికి పాకిస్తాన్ తూర్పు పశ్చిమ సరిహద్దుల విషయంలో తుపాకులు చూపే పద్ధతిని, అవసర సమయాల్లో అనుసరించటం ప్రారంభించింది. సరిహద్దు ఇబ్బందులు పాక్ లక్ష్యం ప్రకారం సృష్టించబడటం సమసిపోవటం జరుగుతూ వచ్చింది. అభిప్రాయభేదాలు వచ్చినప్పుడు సంప్రతింపులు ముగ్గురు అంతర్జాతీయంగా ఆమోదింపబడిన పద్ధతులలో పరిష్కరించుకోవాలని భారత్ తన పొరుగు దేశానికి నచ్చ చెప్పటానికి ఇంత కాలంగానూ వ్యర్థ ప్రయత్నమే చేసింది.

సరిహద్దులలో ఉద్రిక్తత కలిగించటం ద్వారా పాకిస్తాన్ ఒక ప్రత్యేక ఆకాంక్షను పెంపొందించుకుంది. సరిహద్దు అతిక్రమణలు నందలాదిగా జరుగుతున్నాయి. ఇవి యాదృచ్ఛికంగా జరిగినవా లేక అని ఒక పద్ధతిగా జరుగుతున్నవా అనేది ప్రశ్న. గత 18 సంవత్సరాల సరిహద్దు చరిత్రనూ ఒకసారి చూస్తే వాటి ఈ అతిక్రమణలకు వెనుక ఒక పద్ధతి, ఒక క్రమవిధానం ఉందని తెలుస్తుంది. చేత విధానము ముందుకాలంనుంచీ పాక్ రాజకీయ నాయకులకు ఒత్తిడి తెచ్చే ఎత్తుగడలపై మోజు బాస్తీ. స్వతంత్రం రాక నుండుని పాక్ నాయకులు సామ్రాజ్యవాద శక్తులతో కుమ్మక్కయి జాతీయ శక్తులకు వ్యతిరేకంగా ఒత్తిడి తెచ్చారు. ఆ తరువాతకూడ తమ విస్తరణ వాదానికి అనుగుణంగా వారు అదే వైఖరిని పట్టుకుని వ్రేళ్లాడటం సాగించారు. మొదటిసారిగా తమ చేయి జారిపోయిన కాశ్మీర్‌పై ఈ ఎత్తుఎత్తారు. అక్కడ భారీఎత్తున బలప్రయోగం చేశారు. ఈ దురాక్రమణ జమ్మూ—కాశ్మీర్‌లోని చాల భాగంలో [illegible] విరమణ రేఖ నతిక్రమించుమని పాకిస్తాన్ అంత [illegible] రాష్ట్రీయంగా కట్టుబడింది. కాని తరువు అతిక్రమిస్తూనే ఉంది. అనేక సందర్భాలలో సమితి సైనిక పరిశీలకులు పాకిస్తాన్‌ను మందలించటం జరిగింది. నిజానికి యుద్ధ విరమణ రేఖను పాకిస్తాన్ దళాలు ఎప్పుడూ మన్నించలేదు. యుద్ధవిరమణ జరిగిన మూడు నెలలోనే అనేకసార్లు పాక్ సైనికులు ముందుకువచ్చి తమ సరిహద్దును పెంచుకున్నారని, 1949 ఏప్రిల్‌లోనే న్యూఢిల్లీలోని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాశాడు.

యుద్ధవిరమణ రేఖ నతిక్రమించడానికి కారణాలు లేకపోలేదు. కాశ్మీర్ సమస్యను సజీవంగా ఉంచటం, ముఖ్యరూపాలు. అంటే రాజ పాలేదారులు దోపిడీదార్లకీ, పశుపూర్వులకు వరోక్షంగా ప్రోత్సాహం ఇవ్వటం ప్రారంభించాయి. తద్వారా ఆ ప్రాంతంలో శాశ్వత అశాంతిని నెలకొల్పటం పాక్ ధ్యేయం.

తూర్పు పశ్చిమ రంగాలలోని ఇతర ప్రాంతాలలో పాక్ ఎత్తుగడలు కొంత భేదించాయి. భారత ప్రాంతంలోకి అనేక సార్లు కపటంగా చొచ్చుకురావటం, ఆ తరువాత ఆ ప్రాంతం వాస్తవికంగా తమదేనటం, అస్పష్ట చట్టర్యాత్మ తమదేనటం సాగించింది పాకిస్తాన్. పాకిస్తాన్ ఒక జాతిగా రూపొందిన నాటినుండి సరిహద్దు కల్లోలాలను తరచు రెచ్చగొట్టటం పనిగా పెట్టుకుంది. ఉత్తర పూర్వానికి కాల్పులు జరుపటం, సరిహద్దుల నాసు కొనియున్న ప్రాంతాలలో దూరటం, దొంగలను పంపించటం, మత కల్లోలాలను రెచ్చగొట్టటం, నిజానికి ఇవి భారత దేశ సంబంధాల విషయంలో పాకిస్తాన్ అనుసరిస్తున్న దౌత్య నీతిలోని ప్రధానాంశాలు.

పశ్చిమరంగంలో చాలాకాలంనుండి పాకిస్తాన్ ఈ ఎత్తులెత్తుతూనే ఉంది. 1956లో కచ్ బాదరాలో చాడ్‌బెట్ ప్రాంతాన్ని లక్రమించి, పాక్ సైనికులు గోతులు త్రవ్వి స్థావరాలు ఏర్పాటు చేసుకున్నారు. ఆ పంక్తి వచ్చిన భారత గస్తీదళంపై కాల్పులు జరిపారు. అప్పుడు భారత దళాల నష్టాలు సంభవించటం జరిగింది. కాని ఈ లోపులోనే పాక్ దళాలు వెనిపోయాయి. ఆ తరువాత పాకిస్తాన్ ఒక ఆక్షేపణ సంపంది. భారత్ తిరస్కరించింది.

ఆ సమయంలో పాకిస్తాన్‌లో రాజకీయ పరిస్థితి అల్లకల్లం స్థితిగా ఉన్న సమయం గమనార్హం. పాకిస్తాన్ ప్రభుత్వంలో అయూబ్ ఖాన్ రాష్ట్రపతి కాలమది. రాజ్యాంగ సభ రద్దు చేయబడింది. రద్దు చేయటం రాజ్యాంగ విరుద్ధమని సింధు ప్రధాన న్యాయస్థానం తీర్పునిచ్చింది. 1956 మార్చిలో రాజ్యాంగ సభను తిరిగి సమావేశపరచి నిర్మించబడినదని ఆయూబ్ ఖాన్ ప్రకటించాడు. మంచి పలుకులుచేసి తాష్కెంట్ కుట్రలోనికి చెందిన భూములను స్వాధీనం చేసుకోవలసినదిగా అదే సమయంలో సింధు ముఖ్యమంత్రి అదే శాసిచ్చాడు. 1956లో సింధు మంత్రులను పంపటానికి కుట్ర జరిగింది.

ఈ పరిస్థితిలో చాడ్‌బెట్, తదితర ప్రాంతాలలో తగాదాను రెచ్చగొట్టింది పాకిస్తాన్. సమరాభ్యాసాలు, పికెట్లు ప్రదర్శనలు నాలుగ్గాయి. ఒక ప్రక్క ప్రజలలో పాక్ బాధ్యతలను విడనాడి, నాగరిక ప్రవర్తనను పాంకుల ఎడలగల అసహ్యాన్ని పొరుగు దేశమైన భారత్‌పైకి మళ్లించవచ్చు. రెండవ ప్రక్క అమెరికన్లపై ఒత్తిడి తెచ్చి ఇతోధిక సైనిక సహాయాన్ని సముపార్జించవచ్చు. నిజానికి పాక్ వాంఛ ఫలించింది. 1956లో అమెరికా పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం చేసే ఒడంబడికపై సంతకం పెట్టింది. అంతే కాక 9,20,00,000 డాలర్ల సహాయాన్ని సైతం పాకిస్తాన్ సాధించుకోగలిగింది.

పాకిస్తాన్ జరిపిన అతిక్రమణలు అనేకం. ఒక్క 1964 లోనే అస్సాంలో 123 సార్లు, త్రిపురలో 131 సార్లు, పశ్చిమ బెంగాలులో 130 సార్లు అతిక్రమణలు జరిపింది. జమ్మూ కాశ్మీర్‌లోని యుద్ధ విరమణరేఖ పొడవునా 1522 సార్లు అతిక్రమణలు జరిపింది.

1954 మే లో పాకిస్తాన్ అమెరికాతో సైనిక ఒడంబడిక చేసుకుంది. సీటో, [illegible] అనేక సార్లు [illegible] మరీ అయ్యాయి. యుద్ధ పద్ధతులు [illegible] ధోరణిని అవలంబించి [illegible] 1958 జనవరిలో అంకారాలో సెంటో సమావేశం జరిగింది. 1958 మార్చిలో మనీలాలో సీటో సమావేశం జరగబోతోంది. పరిస్థితి ఈ సమయంలో పాకిస్తాన్, సరిహద్దు వద్ద ఉద్రిక్తతను రెచ్చగొట్టింది. సరిహద్దు పరిస్థితులు ఇంకా అపరిష్కృతంగా ఉన్నాయనీ, వీటిని పరిష్కరించుకోవటానికి ఇతోధిక సైనిక సహాయం అవసరమనీ, జూ దేశాల కన్పు ప్రాయటానికి పాకిస్తాన్ ఈ విధంగా వ్యవహరించింది.

ఈ సమయంలో పాకిస్తాన్‌లో, ముఖ్యంగా తూర్పు పాకిస్తాన్‌లో రాజకీయ పరిస్థితులు జటిలం కాజొచ్చాయి. గవర్నర్ ఫజల్‌ఖాన్ అత్యవసర మంత్రివర్గాన్ని 1958 మార్చిలో రద్దు చేశాడు. ఆ మర్నాడే ఫజల్ హకును అధ్యక్షుడు మీర్జా తొలగించాడు. ఫజల్‌ఖాన్ తీసుకొచ్చిన ముఖ్యమంత్రి సర్కార్‌ను కూడ కొత్త గవర్నర్ హామీద్ అలీ తొలగించాడు.

1958 మార్చి — ఆగస్టుల మధ్య మామూలు ప్రకారమే తూర్పు రంగంలో కల్లోలాలు సృష్టించడం మొదలు పెట్టింది పాకిస్తాన్. 1956 మంది సుర్మారంగంలో పాకిస్తాన్ అనేక ఇక్కట్లను సృష్టించుతూ వచ్చింది. 1958లో ఈ ప్రాంతాన్ని మరింత కల్లోల పరచింది. 1958లో సుర్మానది, ఖాసీ హైలాంటియా పర్వతాలవద్ద అనేకసార్లు సరిహద్దుల సతిక్రమించింది. ఎవరికి పడితే వారికి ఆయుధాలు ఇచ్చి శత్రు చర్యలను ప్రోత్సహించింది.

సుర్మా ప్రాంతంలో ప్రాణ నష్టాలు సంభవించాయి. ఇలాంటి సంఘటనలవల్ల అస్థిర పరిస్థితి ఏర్పడింది. పందలకొండ కుటుంబాలు భంగా ప్రాంతం నుండి వలస రావటం ప్రారంభించాయి. పాకిస్తాన్ కాల్పుల విరమణకు ఒప్పందం చేసుకుంటుంది—పేరుకు కాలంలో ఆ ఒప్పందాలను భగ్న పరచటానికే అనేక సందర్భాలలో కాల్పుల విరమణ ఒప్పందాలను ఇతోధిక దురాక్రమణ కొక రక్షణ కవచంగా వాడుతున్నది పాకిస్తాన్. ఈ ఒప్పందాల ఆసరా చూచుకొని పాకిస్తానీలు భారత భూభాగంలో [illegible] ప్రవేశించుకుంటూ చూడవలసింది భారత్ పాకిస్తాన్‌ను కోరవలసి వచ్చింది. అస్సాం— తూర్పు సరిహద్దుల ప్రాంతంలో మే లో కాల్పుల విరమణ, జూన్‌లో పశ్చిమ రంగంలో కొత్త కెడర ప్రారంభమైంది. జలికా ప్రాంతంలోని ఒక భారత సరిహద్దు గస్తీ దళంపై పాకిస్తానీలు నిష్కారణంగా కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో అనేకులు మరణించారు.

సైనిక కూటముల సభ్యత్వం వల్ల 1958లో పాకిస్తాన్ కెంటమేరకు చేకూరింది, ఈ దశాబ్దారంభంలో చైనా అవకాశవాదపు పొత్తుగదలవల్ల కూడ పాకిస్తాన్ కదే విధమైన లబ్ది ఒనగూడింది. 1962 అక్టోబరులో చైనా పెద్దఎత్తున భారత్‌పై దాడి ప్రారంభించింది. పీరుగు దేశంగానూ, స్నేహంతో ఉన్న దేశంగానూ, తుగు గల బాధ్యతలను విడనాడి, నాగరిక ప్రవర్తనను ఎదలపెట్టి పాకిస్తాన్ చైనాలో చేరుకు కలిపింది. తమను స్థానంలేని కాశ్మీర్ సింకియాంగ్ రాష్ట్రంతో గల సరిహద్దు విషయంలో చైనాతో ఒప్పందంపై సంతకం చేసింది. ఈ సందర్భంగా తన పొరుగు దేశపు భద్రతను పాకిస్తాన్ భారం చేయలేదు. అంతేకాక, అటు సీటో, సెంటో కూటములలో సభ్య దేశాన్నైన విషయాన్ని సైతం పాకిస్తాన్ విస్మరించింది. భారత్‌ను వేధించటానికే పాకిస్తాన్ ఈ విధంగా చేసింది. అదే ధోరణిలో ఈ నాడు, భారత్ ఎడల చైనా వైఖరిని పాకిస్తాన్ సమర్థిస్తున్నది. అంతేకాదు. నిజానికి ఈ నాడు గతంలో కన్నా భారీ ఎత్తున పాకిస్తాన్ భారత భూభాగాలపై అతిక్రమణలు జరపటానికి కారణం చైనా అలా చేయమని కోరడమే. చైనా దండయాత్ర నివారించటానికి [illegible] అమెరికా ఆయుధ సహాయం చేస్తే [illegible] పాకిస్తాన్ [illegible] ఆయుధ సహాయం [illegible] ఆయుధ సహాయం [illegible] ప్రయోగించటానికి పాకిస్తాన్ [illegible] ఆయుధ సహాయం [illegible]

అమెరికా గస్తీ నౌకలు

వియత్నాంకు ప్రయాణం

వాషింగ్టన్, ఏప్రిల్ 29 : సముద్ర మార్గంలో కమ్యూనిస్టులు జొరబడకుండా నిరోధించే యత్నంలో దక్షిణ వియత్నాం నావికులకు తోడ్పడేందుకు 17 అమెరికా గస్తీ నౌకలను (కోస్ట్‌గార్డ్ క్రాఫ్ట్స్) పంపడానికి అమెరికా నిశ్చయించుకున్నది.

ఈ "కట్టర్" గస్తీ నౌకలు ఒక్కొక్కటి 25 మీటర్ల పొడవు ఉంటాయి. 20 మి.మీటర్ల తుపాకులతో అమర్చిన వీటికి 200 మంది అమెరికన్ నావికులు ఆధ్వర్యం వహిస్తారు.

ఇవి అమెరికా నౌకాదళం ఆజ్ఞాయిషీలో పనిచేస్తాయి.

—:o:—

రాజీ ప్రయత్నాలకు హనోయ్ సహకారం

బ్రిటన్, ఇటలీల ఆశాభావం

రోమ్, ఏప్రిల్ 29 : వియత్నామ్ సంఘర్షణకు శాంతియుత పరిష్కారం సాధ్యపడగలదనీ, తదనుగుణమైన ప్రతిపాదనలకు ఉత్తర వియత్నామ్, వారి మిత్రులు అంగీకరించగలరనీ బ్రిటన్, ఇటలీ ప్రధానులు నేడు సంయుక్తాధికార ప్రకటనలో ఆశాభావం వ్యక్తపరిచారు.

బ్రిటన్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ ఇటలీ ప్రధాని అల్డోమోరో చర్చల అనంతరం ఈ సంయుక్త ప్రకటన వెలువడింది. కాంబోడియా సమస్యపై అంతర్జాతీయ సమావేశ ఏర్పాటు యత్నాలు ఫలప్రదం కావడం పట్ల వారుభయులు తమ హర్షం ప్రకటించారు.

—:o:—

నాటో అణ్వాస్త్రబలం పట్ల ఇటలీ సముఖత

రోమ్‌లో ప్రభుత్వ నాయకులతో ప్రధాని విల్సన్ చర్చలు

రోమ్, ఏప్రిల్ 29 : నాటో రక్షణ వ్యవస్థ [illegible] ఏర్పాటుకు బ్రిటన్ [illegible] ఆ ప్రతిపాదనపై జరిగే చర్చ[illegible] సమ్మతించినట్టు [illegible] ఇటలీ ప్రధాని అల్డోమోరోతో నిన్నటి [illegible] జరిపిన చర్చలలో ప్రధాని విల్సన్ [illegible] విషయం గురించి సమగ్రంగా వివరించారు.

ప్రాచ్యపశ్చిమరాజ్యాల మధ్య సంబంధాలు, నాటో వ్యవస్థ యూరప్‌రాజ్యాల మధ్య వాణిజ్యం, వియత్నాం సమస్య గురించికూడా వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

ఏప్రిల్ 6 న ప్రధాని విల్సన్ నిన్న 50 నిముషాలపేపు చర్చించ [illegible]

కర్ బాదు ప్రాంతంలో ఇనుక పర్రలు కూడా లక్కడక్కడ బురద-నాచుప్రాంతంలోపాటు కనిపిస్తాయి. ఇప్పుడు అక్కడే మనసైన్యాలు పాకిస్తాన్ దాడులను ఎదుర్కొనేందుకు తమ స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నాయి. ఇనుక స్థైదంలో గస్తీ తిరుగుతున్న మన సైనికులను ఈ ఫోటోలో చూడవచ్చు

గోదావరి వంతెన :

ఢిల్లీ వైఖరికి రాజమండ్రి పౌరసభలో నిరసన

అవసరమైతే రాజీనామాలు చేయాలని ప్రజా ప్రతినిధులకు అభ్యర్థన

(స్వకీయ విలేకరి) రాజమండ్రి, ఏప్రిల్ 30 : గోదావరిపై రైలు వంతెనకు ప్రస్తుత టెండర్లు రద్దుచేయాలనీ, రోడ్డు రైలు భారీ వంతెన నిర్మాణానికి టెండర్లు పిలవాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇక్కడ తూర్పు గోదావరి జిల్లా యువజన సంఘం ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

కేంద్రం అలా చేయడానికి అంగీకరించు పక్షంలో కేంద్రంలోని ఆంధ్ర మంత్రులు, పార్లమెంటుసభ్యులు ఈ సమస్యపై రాజీనామా చేయాలని తీర్మానించారు. సభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

శ్రీ తెన్నేటి మాట్లాడుతూ ఎంతో ప్రయోజనకరమైన ఇటువంటి రోడ్డు వంతెన నిర్మాణానికి ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆశ్చర్యంగా వుందన్నారు. ప్రజలలో ఏర్పడిన సందేహాలను నివృత్తి చేసేందుకై ఈ సందర్భంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను విడుదల చేయవలసిందిగా శ్రీ విశ్వనాథం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

పరదేశ సమయంలో వివిధ పనులకు కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వ్యయపరుస్తున్నదనీ, జాతీయ రహదారులకు ప్రయోజనకరమైన ఈ వంతెన నిర్మాణానికి నాలుగు దశలలో కోటి రూపాయలు వ్యయపరచేందుకు కేంద్రం ఎందుకు వెనుకాడుతున్నదో ప్రజలకు అవగాహన కావడంలేదని శ్రీ తెన్నేటి పేర్కొన్నారు.

ప్రాంతం రాజమండ్రి తపతీపేట రోడ్డు వంతెన నిర్మాణాన్ని ప్రతిపాదించగలదా? అని శ్రీ తెన్నేటి కేంద్ర ఆర్థిక మంత్రితో సవాలు చేశారు. ఆంధ్రుల పట్ల అసక్తిలేని వ్యక్తులు కేంద్రంలో అధికారంలో వుండటమే ఈ సందర్భంలో ఆర్థిక మంత్రి వ్యతిరేకతకుకారణమని శ్రీవిశ్వనాథం పేర్కొన్నారు.

శాసన సభ్యుడు శ్రీ వావిలాల ప్రసంగిస్తూ మొదట దశలోనే రోడ్డు వంతెన నిర్మాణానికి సుముఖంగా నిర్ణయం తీసుకోవలసిందుకు ఆంధ్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా తిల్లోని రోడ్డు వంతెననిర్మాణానికి సుముఖంగా సత్వరమే తీర్మానం చేయవలసిందని ఆ యన రాష్ట్ర శాసనసభను కోరారు. ఈ సమస్యపై మనం మన ప్రభుత్వంతో పోరాడవలసి వస్తున్నందుకు శ్రీ వావిలాల విచారం వ్యక్తపరచారు.

శ్రీయుతులు ఎన్. సత్యనారాయణ, టి. కనకరాజు, వి. సత్యనారాయణ, పి. సరస్వతి, టి. కె. కుమారస్, (ఎం. పి), పులవర్తి కోదండరామయ్య, [illegible] వెంకట్రావు, శ్రీయుతులు [illegible] శిమ్మగారలు రోడ్డు వంతెన నిర్మాణావశ్యకతను వక్కాణిస్తూ ప్రసంగించారు. శ్రీ జె. బ్రహ్మానందం వందన సమర్పణ చేశారు.

అరబ్ అధినాయక సభలో బోర్గిబా వెలి

కైరో వర్గాల యోచన

కైరో, ఏప్రిల్ 29 : అరబ్ రాజ్యాల అధినాయక సమావేశాల నుండి టునీషియా అధ్యక్షుడు హాబీబ్‌బోర్గిబాను బహిష్కరించే విషయమై మిగిలిన అరబ్ రాజ్యాల నాయకులు యోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇజ్రాయిల్‌తో వివాద పరిష్కారానికి టునీషియా అధ్యక్షుడు బోర్గిబా సూచించిన ప్రతిపాదనవల్ల అరబ్ రాజ్యాలలో ఉద్రిక్తత నెలకొన్నది. అరబ్ రాజ్యాల ప్రతినిధులు నిన్న సమావేశమై చర్చించారు.

పంటలను బట్టి శిస్తులు విధింపు

లోక్‌సభ చర్చలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 : ఆహారోత్పత్తి పెంపునకు రైతులకు అవసరమైన పరికరాలు అందజేయడానికి సత్వరంగా, సమర్థంగా చర్యలు తీసుకోవాలని నేడు లోక్‌సభలో ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ పద్దులపై చర్చ సందర్భంలో సభ్యులు సూచించారు.

శ్రీ రాథెలాల్ వ్యాస్ (కాం) మాట్లాడుతూ, ఆహార సమస్య నిరంతరమైనదిగా పరిణమించినదని, దీనిని పరిష్కరించడానికి విస్తృతాత్మకమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆహారం పంటలు పండించే రైతులకు భూమిశిస్తు మినహాయించాలని, వాణిజ్య పంటలకు ఉపయోగించే భూమిపై శిస్తు పెంచడం ద్వారా ఈ లోటు భర్తీ చేసుకోవాలని ఆయన సూచించారు. పేదవారు ఎరువుగా మాత్రమే వాడాలని, గోవధ నిషేధించాలని కూడా ఆయన కోరారు.

శ్రీ ఎన్. సి. బాలకృష్ణన్ (కాం) మాట్లాడుతూ, రైతులు ఆధునిక పద్ధతులు అవలంబించడానికి సిద్ధంగా ఉన్నారని కాని చౌక ధరకు వారికి అవసరమైన పనిముట్లు అందజేయాలని కోరారు.

పనిముట్లు అల్పం కాక పోవడమే ప్రస్తుత సమస్య అని, రైతులు తమ ఉత్పత్తి పెంపొందించడానికి ఏమో ఎంత చేయాలని అన్నారు.

ఆహార సమస్యకై ఒక్క ప్రత్యేక పరిపాలనా అయి పోయింది, భూమిపై నేడు మనుషుల రీతిలో ప్రభుత్వం స్పందిస్తున్నదని శ్రీ బాలకృష్ణ చెప్పారు.

జాతి అర్థిక్షామాలను సమర్థించ వేయాలంటే రైతులపట్ల ఆధిక శ్రద్ధ చూపించాలని అన్నారు. వేగ అక్షణకూడా వ్యవసాయంలో మనం పడి వున్నదని, అందుచేత దానిని నిర్లక్ష్యం చేయరాదని ఆయన చెప్పారు.

ఆహార ధాన్యాలు దేశం మొత్తం మీద ఒకేరకమైన ధరలను నిర్ణయించితే, రవాణా నిర్వహణాలను తొలగించడం సాధ్యపడి, ఉత్పత్తి అధికమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ రామ్‌సహాయ్ అవారీ (కాం) అన్నారు.

ఒకే రకమైన ధరను నిర్ణయించినట్లయితే పెద్ద నగరాలకు ఆహార ధాన్యాలు రవాణా చేసేందుకు అయ్యే ఖర్చును కేంద్రమే భరించాలని ఆయన చెప్పారు. 16 లక్షల మంది భూమిని తగాదాలలో కోర్టుకెక్కి నందువల్ల వ్యవసాయోత్పత్తి పెరగలేదని, ప్రభుత్వం త్వరితంగా న్యాయం చేయవలసిందిగా ఈ పరిస్థితి సంక్రమిస్తుందని ఆయన అన్నారు. పి. ఎల్. 480 దిగుమతుల మీద ఆధారపడటం తగ్గాలన్నారు.

లాభసాటి అయిన ధరలను నిర్ణయించేటప్పుడు పేదలకు, కూలీలకు అయిన ఖర్చును కూడా వ్యవసాయిక ధరల సంఘం పరిశీలించాలని శ్రీ పీటర్‌ఆల్వారెస్ (పి.ఎస్.పి.) అన్నారు.

పిఠాపురం - గొల్లప్రోలు మధ్య జంట రైలుమార్గం ప్రారంభం

గుడ్స్‌రైళ్ళకు వీలు : ఆగస్టు నాటికి సామర్లకోట - హంసవరం నెట్వర్క్ పూర్తి

(స్వకీయ విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 30 : పిఠాపురం—గొల్లప్రోలు మధ్య రైల్వే జంటమార్గానికి డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎన్. సీతారామయ్య నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ మార్గంలో గుడ్స్‌రైళ్ళ రాకపోకలు నేడు ప్రారంభమైనవి.

శ్రీ సీతారామయ్య జంటమార్గానికి ప్రారంభోత్సవంచేస్తూ సామర్లకోట అసిస్టెంట్ ఇంజనీర్ (నిర్మాణం) శ్రీ ఎ. ఫణులాం దస్తగిర్ ఆయన సిబ్బంది చేసిన అపారమైన కృషిని ప్రశంసించారు.

జంటమార్గాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (రాజమండ్రి) ఎస్. త్యాగరాజన్ స్వాగతం పలుకగా, పిఠాపురం—గొల్లప్రోలు జంట మార్గం పనులను సంక్షిప్తంగా వివరించారు. ఈ జంటమార్గం పొడవు ఆరు కిలోమీటర్లు. సామర్లకోట—హంసవరం జంటమార్గం పథకంలో ఇది భాగము. 1964 ఏప్రిల్‌లో దీనిని మంజూరు చేశారు.

ఆరు కిలోమీటర్ల మార్గంలోను 56 లక్షల ఘనపుటడుగుల మట్టిపని చేశారు. అయిదు పెద్ద వంతెనలు, 13 చిన్న వంతెనలు నిర్మించారు. ఉజ్జాయింపుగా 24 లక్షల రూపాయలు వ్యయం అయినది. ఈ జంటమార్గం వల్ల క్రాసింగ్‌లకోసం ప్రయాణికుల రైళ్ల నిలిపి ఉంచవలసిన అవసరం ఉండదు. రాజమండ్రి—వాల్తేరు మధ్య గుడ్స్ రైళ్ల వేగం పెరుగుతుంది.

అన్నవరం—రావికంపాడు, రావికంపాడు—మల్లవరం, మల్లవరం—గొల్లప్రోలు సెక్షన్లలో గుడ్స్ రైళ్ల రాకపోకలకు ఈరోజే ఆటంకమేమీ లేకుండా ప్రారంభమైనవి. ఈ రోజు 26 కిలోమీటర్ల జంటమార్గం పిఠాపురం—గొల్లప్రోలు మధ్య, 26 కిలోమీటర్ల మేరకు గుడ్స్ రైళ్లకు సరాసరి అందుబాటులో వస్తుంది.

1963 అక్టోబరులో సామర్లకోట—పిఠాపురం, అన్నవరం—హంసవరం నెట్వర్కు ప్రారంభించబడిన తర్వాత సామర్లకోట—హంసవరం మధ్య గుడ్స్ రైళ్లకు జంటమార్గం పూర్తిగా సిద్ధమయింది.

—:o:—

జబల్‌పూర్‌లో రైలు ప్రమాదం

45 మందికి గాయాలు

జబల్‌పూరు, ఏప్రిల్ 29: జబల్‌పూరు రైల్వేస్టేషనులో నిలిచివున్న ఇండోర్ — బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్ వెనుక పెట్టెలను ఒక షంటింగు ఇంజను వచ్చి ఢీ కొనటం వలన 45 మంది ప్రయాణికులకు గాయాలు తగిలినవి. ఈ ఎక్స్‌ప్రెస్ చివరి రెండో పెట్టెలను వేరు చేయటానికై ఈ ఇంజనును పంపారు.

ఈ ప్రమాదంలో గాయపడిన ఇద్దరు రైల్వే ఉద్యోగులు ఆస్పత్రిలో ఉన్నారు.

మిగిలిన వారికి ప్రథమ చికిత్స చేశారు. స్టేషనులో 3 గంటలున్న పిమ్మట ఇరువురు దేశీస ఈ ఎక్స్‌ప్రెస్‌లో ఇద్దరు డాక్టరులను ఒక నర్సును పంపారు.

నలుగురు దొంగలు 7 గ్రామాల్లో నేరాలు

పోలీసుల పట్టివేత : శిక్షలు

(స్వకీయ విలేకరి)

బందరు, ఏప్రిల్ 30 : కనుమూరు, పెదమద్దాలి, అడ్డాడ పెదనగల్లు, చిట్టూరు, పనుమర్రు, పెరిసేపల్లి గ్రామాలలో జరిగిన దొంగతనం నేరాలకు ప్రత్యేకం దర్యాప్తు చేసిన చల్లపల్లి సర్కిల్ ఐ. డి. పార్టీ హెడ్ కానిస్టేబుల్ శ్రీ ఆర్. యస్. అయ్యర్ పామర్రు శివారు రాపర్ల హరిజన వాడకు చెందిన రుద్రపాటి పోతరాజు, గొర్రెముచ్చు పాపారావు, బాయిరెడ్డి వెంకటేశ్వర్లు, కాకి వెంకటదాసు అనేవారు వీటికి కారకులని, తెల్పిన సమాచారంపై పామర్రు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కె. యల్. నారాయణ సహాయంతో, చల్లపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య, ఈ నలుగురిని అరెస్టు చేసి 8 వేల కిమ్మతు చేసే వెండి, బంగారు, ఇతర వస్తువులను స్వాధీనము పరుచుకుని, ఆయా ప్రాంతాలకు చెందిన కోర్టుల్లో కేసులు దాఖలు చేయగా గుడివాడ జూడిషియల్ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటుగారు, బాయిరెడ్డి వెంకటేశ్వర్లు, రుద్రపాటి పోతరాజు అనేవారలకు నాలుగేసి మాసాల శిక్ష, అవిగడ్డ మేజిస్ట్రేటు గారు గొర్రెముచ్చు పాపారావుకు 3 మాసాల శిక్ష విధించారు. మరో ముద్దాయిపై కేసు ఇంకా నడుస్తున్నది.

—:o:—

దొంగతనం నేరానికి నల్గురు పోలీసుల అరెస్టు

మద్రాసులో సంఘటన

మద్రాస్, ఏప్రిల్ 30 : ఒక లారీషెడ్‌లో పనిచేస్తున్న ఉద్యోగి దగ్గరనుంచి 30 రూపాయలను తస్కరించారనే నేరంపై ఇక్కడ నలుగురు పోలీసు కానిస్టేబుల్స్‌ను అరెస్టు చేశారు.

సొమ్మును పోగొట్టుకున్న వ్యక్తి ఆ విషయాన్ని యజమానికి తెలియబేయగా, ఆయన పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు.

కమిషనర్ ఆదేశాన్ని పురస్కరించుకుని అసిస్టెంట్ కమిషనర్ ఉన్నతాధికారి జరిపి నలుగురు కానిస్టేబుల్స్‌ను అరెస్టు చేశారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 18

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances; and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified.. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview.

Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 p (Rs. 1.87 p for Scheduled Castes and Scheduled Tribes) 24th May 1965 (7th June 1965 for applicants from abroad), in respect of S. Nos. 1, 2 and 3; and 31st May 1965 (14th June 1965 for applicants from abroad) in respect of S. Nos. 4 to 18

Post at S. No. 9 permanent but appointment on temporary basis. Post at S. No. 12 permanent but appointment on temporary basis in lien vacancy. Posts at S. Nos. 11 and 13 temporary but likely to become permanent. Posts at S. Nos. 14 and 17 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 1, 2, 3, 4, 5, 6, 8, 10, 15 and 18 temporary but likely to continue. Posts at S. Nos. 7 and 16 temporary.

Posts at S. Nos. 7 and 17 reserved for Scheduled Castes/Scheduled Tribes; Posts at S. Nos. 4 and 16 and one post each at S. Nos. 5 and 6 reserved for Scheduled Castes; if such suitable candidates available; otherwise treated as unreserved.

1. EIGHTEEN CIVILIAN OFFICERS (GRADE I) (TEN ADMINISTRATIVE OFFICERS, AND EIGHT STORES OFFICERS), BORDER ROADS DEVELOPMENT BOARD, MINISTRY OF TRANSPORT. Those who applied in response to Commission's Advertisement No. 9 (Item 9) need not apply again. Pay Rs. 700—40—1100—50/2—1150. Age 45 years and below. Relaxable for Government servants, and also upto 52 years for retired/released Armed Forces Officers, provided they are physically fit. Qualifications essential: *For retired/released Armed Forces Officers:* Experience in Command and Administration as a Major in the Army or an equivalent rank in other Defence Services for not less than three years or similar experience in a Government or other organisation. (Both for Administrative and Stores Officers' posts.) *For Open Market Candidates:* (i) A degree from a recognised University or equivalent. (ii) About seven years' administrative, industrial or managerial experience in general management, establishment, finance and accounts, personnel management and welfare, in a supervisory capacity, in a Government Department, public body or a commercial concern of repute. (For posts of Administrative Officer). *OR* About seven years' experience in supervisory capacity, in indenting, purchase and maintenance of technical stores and keeping of stores account in a Government Department or a public body or a commercial concern of repute (For the posts of Stores Officer).

2. 26 CIVILIAN OFFICERS (GRADE II) (23 ADMINISTRATIVE OFFICERS AND THREE STORES OFFICERS), BORDER ROADS DEVELOPMENT BOARD, MINISTRY OF TRANSPORT. Those who applied in response to Commission's Advertisement No. 9 (Item 10) need not apply again. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—880. Age 45 years and below. Relaxable for Government servants and also upto 52 years for retired/released Armed Forces Officers, provided they are physically fit. Qualifications essential: *For retired/released Armed Forces Officers:* Experience in Command and Administration in the rank of a Captain in the Army or an equivalent rank in other Defence Services for not less than three years or similar experience in a Government or other organisation (For Administrative/Stores Officers' posts). *For Open Market Candidates:* (i) A degree from a recognised University or equivalent. (ii) About five years' administrative, industrial or managerial experience in general management, establishment, finance and accounts, personnel management and welfare, in a supervisory capacity, in a Government Department, public body or a commercial concern of repute (For the post of Administrative Officer). *OR* About five years' experience, in a supervisory capacity, in indenting, purchase and maintenance of technical stores and keeping of stores account in a Government department or a public body or a commercial concern of repute (For Stores Officers posts).

4. ONE DIRECTOR (PRODUCTION & DEVELOPMENT), OFFICE OF THE TEXTILE COMMISSIONER, BOMBAY, MINISTRY OF COMMERCE. Pay Rs. 1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) Degree or Diploma in Textile Manufacture/Textile Technology of a recognised University or Institution. (ii). About ten years' experience of management and running of textile mills of which five years should be in spinning and/or weaving department. *OR* (ii) (a) About five years' experience of management and running of textile mills in the spinning and weaving department, *and* (b) Five years' service in a Central or State Government Organisation with duties in connection with Textile Industry. *OR* (b) Five years' service in a recognised Technical Institution (under a University) connected with Textile Technology.

5. TWO SENIOR LECTURERS IN TEXTILE CHEMISTRY, INSTITUTES OF HANDLOOM TECHNOLOGY, ALL INDIA HANDLOOM BOARD, MINISTRY OF COMMERCE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Degree in Textile Chemistry of a recognised University or equivalent. (ii) About three years' industrial experience and/or teaching experience.

6. TWO DEVELOPMENT OFFICERS (ENGINEERING) IN THE DIRECTORATE GENERAL OF TECHNICAL DEVELOPMENT, MINISTRY OF INDUSTRY & SUPPLY. Pay Rs. 700—40—1100—50/2—1150—EB—1300—60—1600. Age 45 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering or Metallurgy from a recognised University, or equivalent; (ii) At least five years' practical experience connected with the manufacture or developmental problems or equivalent experience in Departments of Government of India/State Governments dealing with planning, development/productions problems of Engineering/Metallurgical Industries.

7. ONE ASSISTANT ENGINEER (DRILLING) IN THE DANDAKARANYA PROJECT, MINISTRY OF REHABILITATION. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900, plus Project Allowance as admissible under rules. Age 30 years and below. Qualifications essential: Degree in Mechanical Engineering from a recognised University with about one year's experience in drilling tube-wells in rocky soil through different kinds of rigs. *OR* Diploma in Mechanical Engineering from a recognised Institution with about three years' experience in drilling tube-wells in rocky soil through different kinds of rigs.

8. ONE SENIOR RESEARCH OFFICER, FOREST RESEARCH INSTITUTE & COLLEGES, DEHRA DUN. Pay Rs. 700—50—1250. Age 40 years and below. Qualifications essential (i) At least second class M.Sc. degree in Botany or equivalent. (ii) Five years' research experience in wood or plant anatomy as evidenced by published papers.

9. ONE PHYSICIST, SAFDARJANG HOSPITAL, DIRECTORATE GENERAL OF HEALTH SERVICES, NEW DELHI. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i). At least second class Master's or equivalent Honours Degree in Physics of a recognised University. (ii) About two years' practical training and/or experience in X-ray and electronic equipment in an X-Ray Department or Laboratory.

10. TWO SENIOR RESEARCH ASSISTANTS, DIVISION OF PLANT INTRODUCTION, I.A.R.I., NEW DELHI. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential: Master's degree in Botany or Agricultural Botany or Associate I.A.R.I. in Agricultural Botany.

11. ONE ASSOCIATE PROFESSOR IN MICROBIOLOGY, NATIONAL DAIRY RESEARCH INSTITUTE, KARNAL, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs. 700—50—1250. Age 40 years and below. Qualifications essential (i) M.Sc. degree in Microbiology/Bacteriology/Virology of a recognised University, or equivalent. (ii) About five years' teaching experience or research experience in Microbiology, as evidenced by published papers.

12. ONE ASSISTANT DIRECTOR (WEIGHTS AND MEASURES), DIRECTORATE OF WEIGHTS AND MEASURES, MINISTRY OF COMMERCE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree of a recognised University, or equivalent. (ii) About five years' experience, in a responsible position, under Government or in a commercial/business establishment of standing including about two years' experience in different media of publicity.

13. TWO ASSISTANT MANAGERS (MAP REPRODUCTION), SURVEY OF INDIA, MINISTRY OF EDUCATION. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age 35 years and below for all, including Govt. servants. Qualifications essential (i) Intermediate (Arts) or Intermediate (Science) of a recognised University. (Matriculation of a recognised University or equivalent in the case of departmental candidates). (ii) Thorough training in Lithography, apprenticeship in a good lithographic firm and trade experience.

14. ONE ASSISTANT EDITOR, DEPARTMENT OF COMPANY AFFAIRS AND INSURANCE, MINISTRY OF FINANCE. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. No higher pay admissible. Age 35 years and below. Qualifications essential (i) Degree of a recognised University with Commerce or Economics as a subject. (ii) About two years' experience of editorial/journalistic work in a Government or in a news agency/newspaper or public organisation of standing. (iii) Experience of writing articles on subjects pertaining to industry, trade and finance, preferably with reference to the corporate sector.

15. ONE HEALTH EDUCATOR, RURAL HEALTH UNIT & TRAINING CENTRE, SINGUR, ALL INDIA INSTITUTE OF HYGIENE & PUBLIC HEALTH, CALCUTTA. Pay Rs. 425—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Private practice of any kind not allowed. Age 35 years & below: Qualifications essential (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Holders of qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. *OR* Master's degree in Social Science. (ii) About two years' practical experience in teaching/research in Health Education.

16. ONE INVESTIGATOR (GRADE I), NATIONAL INSTITUTE OF COMMUNITY DEVELOPMENT. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential (i) At least second class Master's degree in a Social Science subject, e.g., Sociology, Economics, Agricultural Economics, Social Work, Politics, Public Administration, Anthropology, of a recognised University, or equivalent. (ii) Experience of Socio-Economics investigations/research or survey work, and/or teaching degree classes.

17. ONE RESEARCH ASSISTANT (PHILOSOPHY), CENTRAL HINDI DIRECTORATE, MINISTRY OF EDUCATION. Pay Rs. 325—15—475—EB—20—575. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Philosophy of a recognised University or equivalent with sound knowledge of English and Hindi. (ii) Experience of terminological, lexicographical work, translation from English to Hindi and vice versa and literary and journalistic work involving use of Hindi.

18. ONE ASSISTANT PROFESSOR OF DAIRYING AND ANIMAL HUSBANDRY, HIMACHAL AGRICULTURAL COLLEGE, SOLAN, HIMACHAL PRADESH. Pay Rs. 250—25—350—25—750. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Agriculture or Veterinary Science of a recognised University with specialisation in Dairying and Animal Husbandry or equivalent. (ii) At least three years' experience of teaching and research in Dairying and Animal Husbandry, as evidenced by published work.

CORRIGENDUM

TWO INTERPRETERS-CUM-TRANSLATORS IN ARABIC, MINISTRY OF EXTERNAL AFFAIRS. In partial modification of Commission's Advertisement No. 17 (Item 3) dated 24-4-65, the following is hereby added as essential qualification (iv) "Ability to type both in English and Arabic". Other conditions remain unchanged, closing date extended upto 31-5-65.

CENTRAL INFORMATION SERVICE, GRADE III, LIMITED DEPARTMENTAL COMPETITIVE EXAMINATION, 1965

The Union Public Service Commission will hold at Bombay, Calcutta, Delhi, Madras and at such Indian Missions abroad as considered necessary, a limited departmental competitive examination commencing on 7th September, 1965 for Grade IV Officers of the Central Information Service for promotion to Grade III of that Service. The examination is open only to officers belonging to the Central Information Service. Full particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, New Delhi-11 by remitting Re. 1 by money order or on cash payment at the counter in the Commission's Office. A candidate must clearly state on money order coupon "C.I.S., Grade III, Limited Departmental Competitive Examination, 1965" and also give his name and full address in block letters. Postal orders or cheques or currency notes not acceptable in lieu of money orders. Completed applications must reach Union Public Service Commission by 28th June, 1965 (12th July, 1965 in case of candidates residing abroad).

DA X (4) / 65



వేతనదినం కొరకు ఒక్క యోచన

ప్రతి నెలా చిన్న మొత్తాల పొదుపు పెద్ద మొత్తంగా మారుతుంది!

చిన్న చిన్న ఇటుకలే పెద్ద ఇల్లు కడుతున్నవి. ప్రతి నెలా పంచే కొద్ది రూపాయలే పెద్దగా మారడానికి తోడ్పడుతున్నవి.

ఇవ్వాళ వేతనదినము. మీరు మీ జీతం పొందాక కొంత మొత్తాన్ని వ్యవస్థీకృత రైమ్ డిపాజిట్ అకౌంట్‌లో

"పే రోల్ సేవింగ్స్ ప్లాన్ క్రింద డిపాజిట్ చేయండి

ఈ నిర్బంధం లేని పొదుపు ప్రణాళికక్రింద మీరు మీ యజమానికి ప్రతి నెలా మీ వేతనం నుంచి కొంత మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి కోరే అధికారం ఇవ్వవచ్చును. పొదుపు సులభంగా దానంతటదే పాగిపోతుంది! జ్ఞాపకముంచుకోండి. పెద్ద మొత్తాల పొదుపుకు ఒకప్పటి చిన్న మొత్తాల పొదుపులే!

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

DA-5128

యు. పి. లో పరిషత్ ఎన్నికలు

స్వతంత్ర అభ్యర్థుల గెలుపు

లక్నో, ఏప్రిల్ 29 : ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్—అలహాబాద్, వారణాశి, లక్నో కార్పొరేషన్ల మేయర్ల ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు.

కాంగ్రెసునుంచి బహిష్కరింపబడిన శ్రీ ఇందర్‌సింగ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి కాన్పూర్ మేయర్ పదవికి ఎన్నికైనారు.

శ్రీ సింగ్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ యదువాన్ సింగ్‌ను 23 వోట్ల తేడాతో వోడించారు.

వారణాశి కార్పొరేషన్ మేయర్‌గా శ్రీ బ్రిజ్ పిన్‌దాస్ ఎన్నికైనారు.

లక్నో మేయర్‌గా శ్రీ వోమ్‌నారాయణ్ బన్సాల్ ఎన్నికైనారు. అలహాబాదు మేయర్‌గా శ్రీ శ్యామ్‌నాథ్ ఎన్నికైనారు. ఈయన కాంగ్రెసు అభ్యర్థిని నాలుగు వోట్ల తేడాతో వోడించారు.

బాగ్దాద్, ఏప్రిల్ 28 : టునీస్‌లోని తమరాయబారిని స్వదేశానికి తిరిగి రావలసిందిగా ఇరాక్ ప్రభుత్వం ఆదేశించినట్టు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

* * ఆకాశవాణి * *

శనివారం మే 2 :

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 అమరవాణి 8.15 లలిత సంగీతం 9.00 బచ్చోంకేలియే 10.00 హిందీలో కదంబ కార్యక్రమము.

మ. 12.30 చిత్రజగత్ 1.00 రంగవల్లి 1.40 హిం. వా. 2.00 పాడేకొద్దీ సుగం సంగీత్ 2.20 బాలవినోదం 3.00 'పాండవ వనవాసం'.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 వస్తుతాంశం 6.20 బి ఎలె 7.15 బి ఎలె 7.30 వసంతవాణి 8.15 చిత్రసీమ 9.45 నాటిక (ఉర్దూ) 10.15 సారంగి 10.35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ బి

(89.42 మీ)

ఉ. 6.30 ఎ ఎలె 8.00 ఎ ఎలె 8.30 పద్మాగోపాలకృష్ణన్.

మ. 12.30 ఎ ఎలె 2.10 వాద్యసంగీతం 2.20 ఎ ఎలె.

సా. 6.00 ఎ ఎలె 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమం 9.30 సంగీతామృతం 10.35 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 సుబద్ధ సంగీత్ 8.15 పాంజలి 8.30 పాలవెల్లి.

మ. 12.30 వయోలిన్ 1.00 రంగవల్లి 1.40 హిం. వా. 3.00 పాండవవనవాసం.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 వస్తుతాంశం 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 ఫిల్మ్ సంగీతం 9.30 లయవిన్యాసం 9.45 లలితసంగీతం 10.35 ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6.45 మంగళగానం 6.55 అరుల్ వాక్కు 7.15 త. వా. 7.30 చిత్రగానం 8.00 మధురగీతం.

మ. 12.30 తీర్థపమాల 1.00 సుగం సంగీత్ 1.30 గానమంజరి 1.40 హిం. వా. 1.50 గీతమంజరి 2.00 త. వా. 2.25 జి. వి. పట్టమ్మాళ్ 3.00 లక్సరిన్ దర్బార్.

సా. 5.30 టి. పి. వైద్యనాథన్ 6.05 ప్రాంతీయ వెయిదిగల్ 7.15 త. వా. 7.30 వీణ. 8.00 ప్రేమా హరిహరన్ 9.00 ప్రేమా హరిహరన్ 10.30 ప్రసారసమాప్తి.

మద్రాస్ బి

(211.3 మీ)

ఉ. 6.45 ఎ ఎలె 7.15 సంగీతమంజరి 8.15 ఎ ఎలె.

మ. 10.45 ఆటవిడుపు 12.30 సూర్యకాంతి 1.00 వాద్యగోష్ఠి 1.40 గీతమంజరి 2.00 మధుర గీతం 2.10 పిల్లలకు.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ ఎలె 6.20 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6.35 టి. పి. వైద్యనాథన్ 7.15 క్లారినెట్ 7.30 ప్రవంగం 7.45 ఎ ఎలె 8.30 వీణ 9.30 పాశ్చాత్య సంగీతం 10.35 ప్రసారసమాప్తి.

కడప (265.5 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు.

సిమ్లా, పెరూ, ఏప్రిల్ 29 : పెరూ దక్షిణ ప్రాంతంలోని పెక్కు పట్టణాలలో నిన్న భూకంపం సంభవించింది. జనహానం లేదు. కాని పెక్కు ఇళ్లు కూలిపోయాయి.

దేశరక్షణకు మాజీ సైనికుల సంసిద్ధత

దురాక్రమణదారులను తిప్పికొట్టేందుకు తోడ్పడగలమని ప్రభుత్వానికి వాగ్దానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 30 :

సింధు-కచ్ సరిహద్దు ప్రాంతంలో పాక్ దురాక్రమణ మూలంగా ఏర్పడిన విపత్కర పరిస్థితి నెదుర్కొనేందుకై ఆంధ్రప్రదేశ్ మాజీసైనికుల సంఘం తమ సేవలను భారతప్రభుత్వానికి అప్పగించారు.

మాతృభూమిపై దురాక్రమణ జరిపే శక్తులను త్రిప్పికొట్టగలమని, దేశంలోని ఇతర వర్గాలవలెనే, ఈ సంఘంకూడా తీర్మానించినది. పాకిస్తాన్ లేదా చైనా ఏవైపునుంచి వచ్చినా దురాక్రమణను ధైర్యంతోను, వజ్ర సంకల్పంతోను ఎదుర్కొనాలని ఆ సంఘం తీర్మానంలో పేర్కొన్నది.

ప్రజల కర్తవ్యం

పాకిస్తాన్, చైనాలు దురాక్రమణ చర్యలు వల్ల దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న తరుణంలో ప్రజలు జాతీయ సమైక్యతను పటిష్టం చేసే బాధ్యతను వహించి, దేశరక్షణలో ప్రధాన పాత్ర వహించాలని హైదరాబాద్ నగర కాంగ్రెస్ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ సర్దింగ్ పెర్షాద్‌జైస్వాల్, శాసనసభ్యుడు శ్రీ బి. రామదేవ్, శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ అహమ్మదుల్లాఖ్వాద్రీ, కాచిగూడా మండల కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ ప్రేమ్ రాజఝాదన్ ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ వివత్కర పరిస్థితులలో ప్రజల విధులను గురించి వారు గుర్తుచేస్తూ ప్రజలు ముఖ్యంగా కాంగ్రెసువాదులు దేశానికి ఇతోధిక సేవ చేయాలని కోరారు. ఎప్పటికప్పుడు ప్రజలకు పరిస్థితులను వివరించేందుకు స్థానికంగా ఉండే ప్రముఖ వ్యక్తులతో సంఘాలు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో శాంతికి అవరోధం కలిగించే సంఘ విద్రోహ శక్తులను, జాతీయ వ్యతిరేక శక్తులను పట్టి వేసేందుకు ఈ సంఘం కృషి చేయాలని వారు పేర్కొన్నారు.

ఎర్రం సత్యనారాయణ విజ్ఞప్తి

కచ్ ప్రాంతంలో పాకిస్తాన్ జరిపిన దురాక్రమణవల్ల దేశానికి ఏర్పడిన ప్రమాదం పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలనీ, సమైక్యతను పటిష్టం చేయాలనీ హైదరాబాద్ నగర కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ నిన్న జంటనగరవాసులకు విజ్ఞప్తి చేశారు.

పార్టీ విభేదాలను విస్మరించి, మనసా, వాచా, కర్మణా సమైక్యత సాధనకు కృషి చేయాలని శ్రీ సత్యనారాయణ ఉద్బోధించారు. ఈ తరుణంలో ప్రతి ఒక్కరు తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

మోమిన్ మహాసభ అధ్యక్షుని ప్రకటన

భారత సరిహద్దులపై పాకిస్తాన్ దురాక్రమణ జరిపినందుకు నిరసిస్తూ మోమిన్ మహాసభ అధ్యక్షుడు శ్రీ జహాంగీర్ అలీ అన్సారీ. ప్రభృతులు నిన్న ఒక ప్రకటన చేశారు.

భారతదేశంపై ఇటీవల పాకిస్తాన్ జరిపిన దురాక్రమణవల్ల దాని దుష్టబుద్ధి స్పష్టమైనదనీ, ఆ ప్రకటనలో వివరించారు.

ఇటువంటి దాడులను ఏ భారతీయుడూ సహించదని మోమిన్ మహాసభ అధ్యక్షుడు పేర్కొన్నారు.

పదిలక్షల పౌరసేన

పూనా జనసంఘ్ కార్యవర్గం తీర్మానం

పూనా, ఏప్రిల్ 29 : ప్రభుత్వం వెంటనే 10 లక్షలమందితో పౌరసేనను తయారు చేసి, వారికి సైనిక శిక్షణ యివ్వాలని పూనా జిల్లా జనసంఘం కార్యవర్గం ఒక ప్రత్యేక సమావేశంలో తీర్మానించింది.

సరిహద్దు ప్రాంతాల పౌరులకు ఆయుధాలు సరఫరా చేయాలనీ, ఆత్మరక్షణకై వారికి శిక్షణ యివ్వాలనీ కూడ మరొక తీర్మానం ఆమోదించారు.

"కంజర్‌కోటను తిరిగి స్వాధీనం చేసుకోవాలి" అనే నినాదంతో రాజకోట జనసంఘ పార్టీ ఒక వూరేగింపు జరిపింది. ఈ వూరేగింపుకు శ్రీ చిమన్‌భాయ్‌షీల్లా నాయకత్వం వహించారు.

ముస్లింలీగ్ ఖండన

కచ్ ప్రాంతంలో పాకిస్తాన్ ఖచ్చితంగా దురాక్రమణ జరిపిందని ముస్లింలీగు కార్యదర్శి శ్రీ ఇబ్రహీం సులేమాన్ సేట్ ఎం. పి. ప్రకటించారు. పాకిస్తాన్ దురాక్రమణను అరికట్టేందుకు ప్రభుత్వానికి దేశంలో అన్ని వర్గాల ముస్లింలు మద్దతు యివ్వగలరని ఆయన ప్రకటించారు.

పాక్ అనుకూల శక్తులు

యు.పి. ముఖ్యమంత్రి హెచ్చరిక

లక్నో, ఏప్రిల్ 29 : భారత్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరిపినదనీ, ఇట్టి పరిస్థితులలో పాక్ అనుకూల కార్యకలాపాలను సహించబోమనీ ఉత్తరప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ ప్రకటించారు.

భారత వ్యతిరేక కార్యకలాపాలతో సంబంధం కలవారిపై ప్రభుత్వం విధా ఏర్పాటుచేసినట్టు నిన్న ఆమె ప్రకటించారు.

కాశ్మీర్ లోయలో పాక్ అతిక్రమణలు

గత వారం రోజులలో 45 సార్లు జరిగినట్లు వెల్లడి

శ్రీనగర్, ఏప్రిల్ 29: గత వారంలోజులుగా ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో పున్న పాకిస్తాన్ దళాలు, కాశ్మీర్ లోయ లోని తెరన్, టిత్వాల్ ప్రభృతి ప్రాంతాలలో 45 కాల్పుల విరమణ అతిక్రమణలు జరిపినట్లు తెలుస్తున్నది.

మధ్యలకం మరతుపాకులతోను, రైఫిల్స్ లోనూ పాకిస్తాన్ సైనికులు 10,000 రౌండ్లు కాల్చినట్లు, రెండు మూడు అంగుళాం మోర్టారు బాంబులు, విదేశీ సహాయం కిందవచ్చిన ఎమ్. ఎమ్. రాకెట్లు పేల్చినట్లు తెలుస్తున్నది. పాకిస్తాన్ దళాలు కొత్త ప్రదేశాలు చేరుకుని కొత్త స్థావరాలు సాగిస్తున్నారు.

ఈ ఉల్లంఘనం విషయమై, సమితి పరిశీలకులకు ఫిర్యాదు చేశారు.

1963-64 లో జాతీయ ఆదాయం

17200 కోట రూపాయలని ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: 1948—49 లో ఉన్న ధరల ప్రకారం 1963—64 సంవత్సరంలో భారత దేశపు ఆదాయం 13910 కోట్ల రూపాయలని ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేయబడింది. 1962—63 లో 13310 కోట్ల రూపాయల ఆదాయం ఉంటే 1960—61 లో 12730 కోట్లు ఉన్నది.

ప్రస్తుతం ఉన్న ధరలనుబట్టి 1963—64 లో జాతీయ ఆదాయం 17200 కోట్ల రూపాయలు అనీ, 1962—63లో 15400 కోట్ల రూపాయలని ఈ ప్రకటనలో తెలియజేశారు.

—:o:—

నూలు వస్త్రాల ఎగుమతి పెంపుదల

శ్రీ మనూభాయ్‌షా సూచన

బొంబాయి, ఏప్రిల్ 29 : వచ్చే కొంది సంవత్సరాలలోను భారత్‌నుంచి నూలు వస్త్రాలు ఎగుమతిని పెంపొందించవలసి ఉన్నదని, మిల్లులవారు ఎగుమతికి ఉద్దేశించిన వస్త్రాల తయారువల్ల తమ దృష్టి కేంద్రీకరించాలని కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడిక్కడ సూచించారు.

నూలువస్త్రాల ఎగుమతిపై ఇక్కడ ఏర్పాటయిన సదస్సుకు శ్రీ షా ప్రారంభోత్సవంచేస్తూ, ప్రత్యేకంగా ఎగుమతికి సంకల్పించిన వస్త్రాల ఉత్పత్తికి నూరు మిల్లులను ఎన్నికచేయాలని, మిల్లులవారు ఎగుమతుల అభివృద్ధికి మూడు సంవత్సరాలపై ప్రణాళిక నొకదానిని రూపొందించుకొనాలని, ప్రభుత్వం వారికి అన్ని సౌకర్యాలను కల్పించగలదని తెలియజేశారు.

నూలువస్త్రాల ఎగుమతి అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ నెవిల్ ఎన్. వాడియా సభకు అధ్యక్షత వహించారు. ఆఫ్రికాఖండంలో హాంగ్‌కాంగ్, తైవాన్, కొరియాలనుంచి మనం పోటీని ఎదుర్కొనవలసి వస్తున్నదని ఆయన చెప్పారు.

అయితే తూర్పు ఐరోపా దేశాలలో మన వస్త్రాలకు గిరాకీ పెరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు.

—:o:—

పింఛనుదారులకు సహాయం

పరిశీలనకు టి. టి. కె. హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30 : తగిన వనరులు లభించిన పక్షంలో పింఛనుదారులకు సహాయాన్ని అందజేసే సమస్యను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ఆరి కమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న లోక్‌సభలో చెప్పారు.

అయితే ఇప్పుడు వనరులు లభ్యం కావడంలేదని ఆయన అన్నారు.

శ్రీయుతులు పి. ఆర్. చక్రవర్తి, త్రిదిబ్ చౌదరి ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు శ్రీ కృష్ణమాచారి సమాధానమిస్తూ, జీవన వ్యయం పెరిగినదని, నిర్ణీతాదాయం వచ్చే వారికి దీనివల్ల గట్టిదెబ్బ తగిలినదని ప్రభుత్వం గుర్తించినదని చెప్పారు. ప్రభుత్వోద్యోగులలో ఉన్న వారి కోర్కెలను నెరవేర్చామని దీనివల్ల 20 కోట్ల రూపాయల వ్యయం కాగలదని, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, స్థానిక సంస్థల సిబ్బంది, ఉపాధ్యాయులు, పింఛనుదారులకు సహాయంచేసే సమస్యకూడా ఉత్పన్నం కాగలదని ఆయన అన్నారు.

2-5-1965 తేదీనుండి మ్యాట్నీతో ప్రారంభం - బుధవారం - సరస్వతి టాకీస్‌లో.



Printed and published for Nageswara Rao Estates (Private) Ltd. by . . Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor . S. Sambhu Prasad, Phone; Vijayawada : 2667 & 2660.